జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

**కావలెను**
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

సంపుటి 16 సంచిక 84 విశాఖపట్నం | గురువారం 16 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# పల్నాడుకు కృష్ణమ్మ జలాలు

## వరికపూడి సెల ఎత్తిపోతల పథకానికి జగన్ శంఖుస్థాపన



మాచర్ల : తన పద్నాలుగు ఏళ్ల పాలనలో చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ఒక్క మంచి పని చేశారా? మోసం వెన్నుపోట్లతో మళ్ళీ అధికారం కావాలని కోరుతున్నాడుని, త్వరలో మహా సంగ్రామం జరగబోతోందని, ప్రజలు ఒక్కసారి ఆలోచించి..,, మంచి చేసిన ఈ బిడ్డ కావాలా? నమ్మక ద్రోహం చేసే బాబు కావాలో ? నిర్ణయం తీసుకోవాలని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 100 గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందించే వరికపూడి సెల ఎత్తిపోతల పథకానికి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.349.26 కోట్లతో పల్నాడు ప్రజల చిరకాల కలను సాకారం చేసే వరికపూడి సెల ఎత్తిపోతల నిర్మాణానికి మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గంగలకుంట, వజ్రాలపాడు తండాల మధ్య శంకుస్థాపన జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. 1,20,000 ఎకరాలకు సాగునీరు, నూరు గ్రామాలకు తాగునీరు లభిస్తుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి అనుమతులు లేక పోయినా ఎన్నికలకు నెల రోజుల ముందు అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతానికి వచ్చి టెంకాయ కొట్టారని, కానీ తమ ప్రభుత్వం అటవీశాఖ, అభయారణ్యంలో ఉన్న కారణంగా నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్ సంస్థ అనుమతులు, పర్యావరణ శాఖ అనుమతులు వచ్చిన తరువాతే ఈ ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టామని సీఎం జగన్ వివరించారు. అప్పటి ప్రభుత్వం టెంకాయ కొట్టిన సమయంలో భూ సేకరణ జరగలేదు, పర్యావరణ శాఖ అనుమతులు లేవు. కేవలం జనాన్ని మోసగించటానికి, అమ్మలను మోసగించటానికి , విద్యార్థులను మోసగించటానికి అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని సీఎం జగన్ అన్నారు. సొంత నియోజకవర్గం కుప్పంలో తాగునీరు ఇవ్వలేని నాయకుడు , కనీసం కుప్పాన్ని డివిజన్గా మార్చలేని నాయకుడు మరో సారి అధికారం ఇవ్వాలని కోరుతున్నారని చంద్రబాబు నాయుడును సీఎం జగన్ ఎద్దేవ చేశారు. త్వరలో మహా సంగ్రామం జరగబోతోందని, మోసం చేసేందుకు, వెన్నుపోట్లు పొడిచేందుకు చంద్రబాబు సిద్ధ పడుతున్నారని సీఎం జగన్ విమర్శించారు. (మిగతా 2లో..)

# ఎరుపెక్కిన బెజవాడ

### ప్రజారక్షణ భేరి సభకు భారీగా తరలి వచ్చిన సిపిఎం శ్రేణులు

### కిక్కిరిసిన నగర వీధులు

### కిలో మీటర్ల పొడవునా సాగిన ప్రదర్శన


### వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనపై పూల వర్షం

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



కృష్ణా ప్రతినిధి : అరుణ పతాకాలతో బెజవాడ ఎరుపెక్కింది. 'అసమానతలు లేని అభివృద్ధి' కోసం బుధవారం విజయవాడ నగరంలో చేపట్టిన ప్రజా రక్షణ భేరి భారీ ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు వేలాదిగా తరలి వచ్చాయి. దీంతో రోడ్లన్నీ కిక్కిరిసి పోయాయి. బిఆర్‌టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుంచి వేలాది మందితో స్టేడియం వరకు జరిగిన భారీ ప్రదర్శన, రెడ్ డ్రెస్ వాలంటీర్ల కవాతు నగర ప్రజలను ఆకట్టుకుంది. పలు ప్రాంతాల్లో పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు ప్రదర్శనపై పూల వర్షం కురిపించారు. ర్యాలీలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు విభిన్న కళారూపాలు ప్రదర్శించారు. ప్రజలు ఆసక్తిగా తిలకించారు. రెండున్న కిలో మీటర్ల దూరంలో ఉన్న సభా ప్రాంగణం వద్దకు భారీ ప్రదర్శన చేరేందుకు సుమారు రెండు గంటలు పట్టింది. వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా క్రమశిక్షణతో సాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక వైఖరిపై చేసిన నినాదాలు ఆకట్టుకున్నాయి. (మిగతా 2లో..)

## చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా




అమరావతి : స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ పెట్టుకున్న బెయిల్ పిటిషన్ పై విచారణను ఏపీ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. బుధవారం విచారణ సందర్భంగా సీఐడీ తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. మరోవైపు చంద్రబాబు కంటి ఆపరేషన్, ఆరోగ్య పరిస్థితి వివరాలను ఆయన తరపు లాయర్లు హైకోర్టుకు సమర్పించారు. చంద్రబాబుకు కంటికి ఆపరేషన్ నిర్వహించామని, ఆయన కోలుకోవడానికి మందులు వాడాలని డాక్టర్లు నివేదికలో తెలిపారు. ఐదు వారాల పాటు ఐ చెకప్ కోసం షెడ్యూల్ ఇచ్చామని, ఐదు వారాల పాటు ఇన్ట్రా ఆక్యులర్ ప్రెజర్ చెక్ చేసుకోవాలని, కంట్లో చుక్కల మందు వేసుకోవాలని పేర్కొన్నారు. ఆయన గుండె సంబంధిత సమస్యతో బాధ పడుతున్నారని, గుండె పరిమాణం పెరిగిందని, గుండెకు రక్తం సరఫరా చేసే నాళాల్లో సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఆయనకు తగినంత విశ్రాంతి అవసరమని చెప్పారు. ఈ నేపథ్యంలో విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. మిగిలిన వాదనలు గురువారం వింటామని తెలిపింది.

## బామ్నోలి భూసేకరణ అక్రమాలపై నివేదికను ఎల్‌జికి పంపిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : బామ్నోలి భూ సేకరణ వ్యవహారంలో విజిలెన్స్ మంత్రి నివేదికను ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనాకు పంపినట్లు సంబంధిత వర్గాలు బుధవారం తెలిపాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్‌కు నేరంలో భాగం ఉందని పేర్కొంటూ విజిలెన్స్ మినిస్టర్ అతిషి ఈ నివేదికను కేజ్రీవాల్‌కు సమర్పించారు. పశ్చిమ ఢిల్లీలోని బామ్నోలి గ్రామంలో 19 ఎకరాల భూ సేకరణలో అవినీతికి పాల్పడినట్లు వెల్లడించారు. ఈ నివేదికను సిబిఐ, ఇడికి పంపాలని విజిలెన్స్ మంత్రిని కేజ్రీవాల్ ఆదేశించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. భూసేకరణగాను గ్రామస్తులకు ఇచ్చే పరిహారాన్ని రూ. 41 కోట్ల నుండి రూ. 343 కోట్లకు పెంచింది కానీ అనవసర ప్రయోజనాల స్థాయి రూ. 897 కోట్లు ఉందని నివేదిక పేర్కొంది. బామ్నోలిలో లబ్ధి పొందిన భూ యజమానులకు బంధువైన వ్యక్తి ద్వారా చీఫ్ సెక్రటరీ కుమారుడికి ఉద్యోగం ఇచ్చారనే ఫిర్యాదుపై ఈనివేదిక వెలుగులోకి వచ్చింది.

## జమ్ముకాశ్మీర్‌లో బస్సు ప్రమాదం .. 36 మంది మృతి



శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో బుధవారం ఘోర ప్రమాదం జరిగింది. దోడాలో బస్సు లోయలో పడిన ఘటనలో 36 మంది మరణించారు. 19 మంది గాయపడగా, ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. సుమారు 50 మందికి పైగా ప్రయాణికులతో బుధవారం ఉదయం బస్సు కిష్ట్వాడ్ నుండి బస్సు బయలుదేరింది. బటోట్ -కిష్ట్వార్ జాతీయ రహదారిపై ట్రుంగల్ అస్సార్ సమీపంలో బస్సు అదుపు తప్పి 300 అడుగుల లోయలో పడిపోయిందని జమ్ము డివిజనల్ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. గాయపడిన వారిని కిష్ట్వార్, దోడా ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. గాయపడిన వారిని తరలించేందుకు హెలికాప్టర్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. మృతులకు జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ సంతాపం తెలిపారు. దోడా బస్సు ప్రమాదంపై ప్రధాని మోడీ స్పందించారు. బస్సు ప్రమాద ఘటన బాధ కలిగించిందని అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరారు. మృతులకు రూ. 2 లక్షల పరిహారం, గాయపడిన వారికి రూ. 50,000 సహాయం అందిస్తామని ప్రకటించారు.

## మూడు రోజులుగా టన్నెల్లోనే కార్మికులు

### ట్రెంచ్‌లెస్ సాంకేతికతతో తీసుకొచ్చే యత్నం




డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో నిర్మాణంలో ఉన్న టన్నెల్ కూలిపోయి అందులో చిక్కుకుపోయిన 40 మంది కార్మికులను రెండు రోజులు గడిచినా అధికారులు బయటకు తీసుకుని రాలేకపోయారు. మంగళవారం వీరిని బయటకు తీసుకుని రావడానికి భారీ ఎక్స్‌వేటర్లతో ప్రయత్నించారు. అయితే కూలిన టన్నెల్ శిథిలాలు అవరోధంగా మారాయి. మంగళవారం సాయంత్రం నుంచి 'ట్రెంచ్‌లెస్' సాంకేతికత ద్వారా కార్మికులను బయటకు తీసుకుని రావడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ సాంకేతికత ద్వారా తేలికపాటి ఉక్కు పైపులతో మార్గాన్ని ఏర్పాటు చేసి కార్మికులను బయటకు తీసుకుని వస్తామని అధికారులు చెబుతున్నారు. చిక్కుకుపోయిన వారికి ఆహారాన్ని, ఆక్సిజన్‌ను సరఫరా చేస్తున్నారు. కార్మికులు సురక్షితంగానే ఉన్నారని అధికారులు చెబుతున్నారు. చిక్కుకునిపోయి మూడు రోజులు అవుతుండటంతో కార్మికుల బంధువులు ఆందోళనగా ఉన్నారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలోని సిల్క్యారా- దండల్‌గావ్‌ను కలిపే లక్ష్యంగా ఉత్తరకాశీ-యమనోత్రి జాతీయ రహదారిపై నిర్మిస్తున్న సొరంగం ఆదివారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. 40 మంది కార్మికులు ఇందులో చిక్కుకుపోయారు. వీరంతా బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లకు చెందిన వారు.

## చరిత్ర సృష్టించిన కింగ్ కోహ్లీ..

### 50 సెంచరీలతో సచిన్ రికార్డు బ్రేక్




ముంబై: సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టడం ద్వారా విరాట్ కోహ్లీ కొత్త చరిత్ర సృష్టించాడు. ప్రపంచ క్రికెట్ చరిత్రలో అరుదైన రికార్డును సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 50 సెంచరీలతో సచిన్ రికార్డును బద్దలు కొట్టాడు. వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్‌గా విరాట్ నిలిచాడు. న్యూజిలాండ్ పై సెంచరీ తో వన్డేల్లో 50 సెంచరీలు పూర్తి చేసుకున్నాడు కోహ్లీ. 49 సెంచరీలు చేసిన సచిన్ రికార్డ్‌ని కోహ్లీ బ్రేక్ చేశాడు. ఈ వరల్డ్ కప్ టోర్నీ లో తన పుట్టిన రోజు నాడే సౌతాఫ్రికాపై సెంచరీ చేసి.. సచిన్ రికార్డ్ ని సమం చేసిన కోహ్లీ ఈ మ్యాచ్‌లో ఆ రికార్డును బ్రేక్ చేశాడు. వాంఖడే వేదికగా విరాట్ కోహ్లి హాఫ్ సెంచరీ పూర్తి చేయడంతో సచిన్‌ను అధిగమించాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ మూడో స్థానంలో ఉన్నాడు. వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో రోహిత్ 31 సెంచరీలు చేశాడు.

**రికార్డుల మోత**

ఈ మ్యాచ్‌లో కోహ్లీ మరో అరుదైన ఘనత సాధించాడు. వన్డే వరల్డ్‌కప్ సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక ఫిఫ్టి ప్లస్ స్కోర్లు సాధించిన ఆటగాడిగా విరాట్ చరిత్రకెక్కాడు. వన్డే ప్రపంచకప్-2023లో భాగంగా న్యూజిలాండ్‌తో సెమీఫైనల్లో సెంచరీతో చెలరేగిన విరాట్ కోహ్లీ.. ఈ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ ఏడాది మెగా టోర్నీలో కోహ్లీ ఇప్పటివరకు 8 సార్లు ఏభై పైగా పరుగులు సాధించాడు. కాగా ఇంతకుముందు ఈ రికార్డు భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉండేది. వన్డే వరల్డ్‌కప్-2003లో సచిన్ 7 సార్లు ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు నమోదు చేశాడు. తాజా మ్యాచ్‌తో సచిన్ ఆల్‌టైమ్ రికార్డును బ్రేక్ చేశాడు. అంతేకాకుండా వన్డే వరల్డ్‌కప్ ఒకే ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ రికార్డును కూడా కోహ్లీ బ్రేక్ చేశాడు. విరాట్ ఈ టోర్నీలో ఇప్పటివరకు 674లి పరుగులు చేశాడు. అంతకుముందు 2003 వరల్డ్‌కప్‌లో సచిన్ 673 పరుగులు సాధించాడు. అదే విధంగా అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా కింగ్ కోహ్లీ నిలిచాడు.

**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**
SNEHA MACS | SNEHA CLUB | PAY BACK TO SOCIETY
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS — 23 YEARS CELEBRATIONS

**BENEFITS**
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

**Schedule of Interest Rates on Fixed & R.D.Accounts**

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

**Money Multiplier Scheme**
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

**SPS**
సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## పల్నాడుకు కృష్ణమ్మ జలాలు

(మొదటి పేజీ తరువాయి)

పేదల సాధికారిత కోసం కృషి చేస్తున్నామని, 53 నెలల్లో 2.4 లక్షల కోట్లుపేద కుటుంబాలకు చెందిన అక్కా చెల్లెమ్మలక శాతాలకు చేరాయని, ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. ఇళ్ల స్థలాలు, సంపూర్ణ డీబీటీ, నాన్ డీబీటీ రూ. 1.40 లక్షల కోట్లు వెరశి రూ.4.10 లక్షల కోట్లుతో మంచి చేశాం. కరువు పరిస్థితిలోనూ సంక్షేమ పథకాల్లో వెనుకంజ వేయలేదన్నారు. పేదలు, మహిళల కోసం ఒక్క సంక్షేమ పథకాన్నీ చంద్రబాబు అమలు చేయలేదన్నారు. పౌరుషాల గడ్డ పల్నాడును అభివృద్ధి గడ్డగా మారుస్తామన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు, మహిళలకు సాధికారితను సమకూర్చుతున్నామన్నారు. గతం గుర్తు చేసుకొంటే, వరుసగా రెండేళ్లు కోవిడ్ వచ్చినా, ఖర్చులు పెరిగినా, అప్పులు పెరిగినా సాకులు చెప్పలేదు, కష్టకాంలో సంక్షేమం ఆపలేదు. అభివృద్ధి ఆపలేదు. రాబోయే మహాసంగ్రామంలో అందరు ఆలోచన పెంచాలి. మంచి జరుగుద్దా లేదా బేరీజు వేయాలి. గత పాలనో 14 ఏళ్లు సీఎంగా ఉన్నా చంద్రబాబు మంచి చేశానని, మంచి స్కీమ్ చేశానని చెప్పడు. ఎన్నికల్లో మాత్రం అది చేస్తా, ఇది చేస్తా అని చంద్రబాబు మోసం చేస్తాడు, కేజీ బంగారం ఇస్తా, బెంజికారు ఇస్తా అని ఓట్లు అడుగుతున్నారు అని సీఎం జగన్ విమర్శించారు. మాచర్లకు, పల్నాడుకు మంచి నీరు ఇస్తానని నమ్మ బలికితే నమ్ముతామా? అని ప్రశ్నించారు. అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు ఇస్తానన్నట్టు చంద్రబాబు మోసం చేస్తారని సీఎం జగన్ అన్నారు. పొదుపు సంఘాల రుణాల మాఫీ చేస్తానని హామీ బాబు ఇచ్చాడు, అక్క చెల్లెమ్మలను అప్పు పాలు చేసిన ఈ బాబు ఆసరా, అమ్మ ఒడి, సున్నా వడ్డీ, 30 లక్షల ఇళ్ల స్థలాకు పట్టాలు ఇచ్చాడా? ఆయన చేస్తానంటే నమ్మగలమా? అని సీఎం జగన్ ప్రశ్నించారు.

## ఎరుపెక్కిన బెజవాడ



(మొదటి పేజీ తరువాయి)

**రెడ్ డ్రెస్ వాలంటీర్ల కవాతు**

ఉదయం 11.15 గంటలకు బిఆర్‌టిఎస్ రోడ్ ఫుడ్ జంక్షన్ వద్ద ప్రదర్శన ప్రారంభమైంది. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం.మధు ఓపెన్ టాప్ వాహనంపై ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ర్యాలీ ప్రారంభ సూచికగా వాహనంపై నుంచి ఎర్ర బెలూన్లకు ఎగురేశారు. మహాప్రదర్శన భారీ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, కమిటీ సభ్యులు ప్రదర్శనలో ముందు భాగాన సాగారు. వివిధ ప్రాంతాలకు చెందిన రెడ్ డ్రెస్ వాలంటీర్లు 30 మంది చొప్పున ఒక గ్రూపుగా కవాతు నిర్వహించారు. ఆ గ్రూపు నాయకుడు ఎర్ర జెండాను చేత పట్టుకుని గ్రూపు ముందు భాగాన నడిచారు. నాయకుని అనుసరిస్తూ ఎర్ర జెండా, ఖాకీ ప్యాంట్, టోపీతో పురుష వాలంటీర్లు, ఎరుపు, తెలుపు పంజాబీ డ్రస్‌లు, ఎర్ర చీరలు, ఖాకీ టోపీలతో మహిళ వాలంటీర్లు ప్రదర్శనలో ముందు భాగంలో నడిచారు. సుమారు రెండు వేల మందికిపైగా రెడ్ డ్రెస్ వాలంటీర్లు కవాతు చేస్తూ సాగారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు వినూత్న కళా ప్రదర్శనలు చేస్తూ వారిని అనుకరించారు. పార్టీ శ్రేణులు, నేతలు, అభిమానులు తమ తమ జిల్లాల బ్యానర్లను చేతబట్టుకుని ప్రదర్శనలో పాల్గన్నారు. ఫుడ్ జంక్షన్, భగత్‌సింగ్ రోడ్డు, సత్యనారాయణపురం, గవర్నమెంట్ ప్రెస్, బుడమేరు వంతెన, సింగ్‌నగర్ ఫ్లైవోవర్, డాబా కొట్లు సెంటర్ మీదుగా సాగిన మహాప్రదర్శన మధ్యాహ్నం ఒంటిగంటకు సభా వేదిక ఏర్పాటు చేసిన సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంనకు చేరింది. ఫుడ్ జంక్షన్, గవర్నమెంట్ ప్రెస్ వద్ద పార్టీ స్థానిక శాఖ, ముత్యాలంపాడు వంతెన వద్ద మధ్యతరగతి ఉద్యోగులు, బుడమేరు వంతెన వద్ద కొందరు న్యాయవాదులు ప్రదర్శనపై పూల వర్షం కురిపించారు. ప్రజలు ఇళ్లల్లో నుంచి వెలుపలకు వచ్చి భారీ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. భవంతులు, అపార్టుమెంట్లపైకి ఎక్కి ప్రదర్శనను చూశారు. పెన్షనర్లు, ఆటో వర్కర్లు, తాపీ, ముఠా వర్కర్లు సంఘీభావం తెలుపుతూ ర్యాలీలో పాల్గోన్నారు.

**కళారూపాల ప్రదర్శన**

ర్యాలీ సాగుతుండగానే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం మహిళలు, విజయవాడ కళానగర్‌కు చెందిన చిన్నారులు కోలాట ప్రదర్శనలు ఇచ్చారు. అల్లూరు సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తుమ్మల గ్రామానికి చెందిన కళాకారులు కొమ్ము కోయ డ్యాన్స్, కృష్ణాజిల్లా గన్నవరం నుండి తీన్‌మార్ బృందం, ఉయ్యూరు డప్పు కళాకారులు, శ్రీకాకుళం జిల్లా పలాస కళాకారులు తప్పిటగుళ్లు ప్రదర్శనలు ఇచ్చారు. అనంతపురం జిల్లా కుందుర్పి మండలం కళాకారులు గురువయ్య వేషాలు వేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన కళాకారులు అవినీతి, నిరుద్యోగం, కార్పొరేట్ మతోన్మాద భూతాల చేతిలో బంధీ అయిన భరత మాతను సూచిస్తూ విజయవాడ చిన్నారులు, కొమ్ముబూర ప్రదర్శన ఇస్తూ ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం ప్రాంత కళాకారులు, చిలకజోస్యం కళారూపాన్ని ప్రదర్శిస్తూ కృష్ణాజిల్లా కళాకారులు ర్యాలీలో ముందుకు సాగారు.

**దారులన్నీ బెజవాడకే !**

వివిధ జిల్లాల నుంచి రైళ్లు, ఆర్‌టిసి బస్సుల్లో సిపిఎం శ్రేణులు విజయవాడ చేరుకున్నాయి. టూరిస్టు బస్సులు, వ్యాన్లు, ఆటోలు సమకూర్చుకుని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి జనం తరలివచ్చారు. విశాఖపట్నం ఉక్కునగరంనకు చెందిన పార్టీ శాఖ ఆధ్వర్యంలో 150 బైక్‌లతో ర్యాలీగా ప్రదర్శన వద్దకు చేరుకున్నారు.

# చిన్నమ్మపై గుర్రు గుర్రుగా కేడర్..



ఒంగోలు, నవంబర్ 15, : బీజేపీలో విబేధాలు బయటపడ్డాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి పనితీరును పలువురు నేతలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. పురందేశ్వరి రాష్ట్ర బీజేపీ కోసం కాకుండా టీడీపీ కోసం పనిచేస్తున్నారంటూ ఘాటు విమర్శలు సంధిస్తున్నారు. తాజాగా బీజేపీ నేత డాక్టర్ ఏవీ సుబ్బారెడ్డి పురందేశ్వరిపై విరుచుకుపడ్డారు. కమలం పార్టీలో ఉన్న టీడీపీ కోవర్టుగా ఆమెను అభివర్ణించారు. రాష్ట్రంలో ఎంతో మంది బీజేపీ అధ్యక్షులతో కలిసి పనిచేశామని గుర్తు చేసిన ఏవీ సుబ్బారెడ్డి... పురందేశ్వరి లాంటి అధ్యక్షురాలను చూడలేదని మండిపడ్డారు. పురందేశ్వరి బీజేపీ కోసం పనిచేస్తున్నారో లేక టీడీపీ జెండాను మోస్తున్నారో బీజేపీ శ్రేణులకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి పార్టీ బలోపేతం కోసం ఒక్క కార్యక్రమం కూడా నిర్వహించలేదని ఆరోపించారు. ఆమె సొంత ప్రయోజనాల కోసం బీజేపీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు డాక్టర్ ఏవీ సుబ్బారెడ్డి. పురందేశ్వరి పదవుల కోసం బీజేపీలో చేరారు తప్పితే నిజంగా ఆమెకు పార్టీపై ఎలాంటి ప్రేమ లేదన్న ఏవీ సుబ్బారెడ్డి... బీజేపీని త్వరలోనే టీడీపీకి తాకట్టు పెడతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీ పదవి ఇస్తుందని తెలిస్తే ఆ పార్టీలోకి పురందేశ్వరి జంప్ అయిపోతారని సుబ్బారెడ్డి అన్నారు. బీజేపీలో చేరాక ఇప్పటి వరకు ఆమె వల్ల ఒక్క ఓటు, లేదా ఒక్క సీటు అదనంగా రాలేదని గుర్తుచేసిన సుబ్బారెడ్డి, పార్టీ ఓట్లను టీడీపీకి మళ్లించి బంధుప్రీతిని చాటుకున్నారని మండిపడ్డారు. పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టాక పార్టీ కోసం పనిచేయడం మానేసి టీడీపీని కాపాడుకునే బాధ్యతను తన భుజంపై వేసుకున్నారు పురందేశ్వరంటూ ఏవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు. అవినీతి ఆరోపణలపై చంద్రబాబు అరెస్టయితే టీడీపీ కార్యకర్తలకంటే ముందు ఆమె ఖండించిన మాట వాస్తవం కాదా అని ఏవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలతో అరెస్టు అయిన చంద్రబాబును పురందేశ్వరి వెనుకేసుకురావటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించిన సుబ్బారెడ్డి.. టీడీపీ బలహీనపడుతున్న సమయంలో బీజేపీని ఏ రకంగా బలోపేతం చేయాలో ఆలోచన చేయడం మానేసి పురందేశ్వరి టీడీపీని ఎలా కాపాడుకోవాలో, అందుకోసం బీజేపీని ఎలా వాడుకోవాలో చర్చించడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఏపీలో ఇసుక స్కాం మద్యం స్కాం లాంటి అంశాలను తెరపైకి తీసుకొచ్చి కాసేపు హడావుడి చేసి తర్వాత సైలెంట్ అయిపోవడాన్ని పార్టీ కార్యకర్తల్లో అయోమయం నింపుతోందని అన్నారు. ఇసుక స్కామ్‌లో హడావుడి చేసి తర్వాత సైలెంట్ అవడంతో ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు పొందారా అన్న అనుమానంను కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. మద్యం స్కాము అంటూ ఆరోపణలు చేసిన పురందేశ్వరి ఆ తర్వాత ఆ అంశాన్ని ఎందుకు గాలికొదిలేశారని బీజేపీలో కొందరు చర్చించుకుంటున్నారు. అదే సమయంలో మద్యం కంపెనీలతో పురందేశ్వరి కుటుంబ సభ్యులు బేరాలాడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని బీజేపీ ద్వితీయ శ్రేణి నాయకులు చెబుతున్నారు. ఏపీలో స్కాములు జరిగి ఉంటే వాటికి సంబంధించిన ఆధారాలను పురందేశ్వరి పార్టీలోని ఇతర నాయకులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇక జిల్లాలో కూడా బీజేపీ పోస్టులను అధ్యక్షురాలి హోదాలో అమ్ముకున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 30శాతం పోస్టులు పురందేశ్వరి సామాజిక వర్గానికి చెందిన వారికే కట్టబెట్టడంతో బీజేపీ క్యాడర్‌లో ఒక్కింత అసంతృప్తి కనిపిస్తోంది. గత 30 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఆమె సొంత సామాజిక వర్గంవారిని కూడా పక్కనబెట్టి కొత్తవారిని తెరపైకి తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటని పలువురు బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇందులో చాలామంది టీడీపీ నుంచి వచ్చినవారే కావడం విశేషం. కాంగ్రెస్ బీజేపీలో మునుపెన్నడూ కుల ప్రస్తావన లేదని పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టాకే ఇవన్నీ తెరపైకి వచ్చాయని..దీంతో పార్టీకి నష్టం కలుగుతోందని పలువురు సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు పురందేశ్వరి పదవే పరమావధిగా భావిస్తారని అందువల్లే అన్ని పార్టీలు మారారని బీజేపీ నేతలు చెబుతున్నారు. పదవులు కూడా దొడ్డిదారినే తెచ్చుకున్నారని గుర్తు చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పార్టీని బలోపేతం చేయాల్సింది పోయి పార్టీకి డ్యామేజ్ కలిగేలా వ్యవహరిస్తుండటంతో రాష్ట్రంలోని ఇతర నాయకులంతా కలిసి ఢిల్లీలోని హైకమాండ్‌కు ఫిర్యాదు చేయాలని భావిస్తున్నారు. ఇందుకోసం కార్యాచరణ రూపొందిస్తున్నారు. అన్ని జిల్లాల నుంచి ఫీడ్‌బ్యాక్ తెప్పించుకుని ఆ తర్వాత ఢిల్లీకి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పురందేశ్వరి హటావో.. ఏపీ బీజేపీకో బచావో అనే నినాదాన్ని పార్టీలో బలంగా వినిపిస్తున్నారు.

## పుస్తక పఠనంతో జ్ఞానాభివృద్ధి

**విశాంత్ర తెలుగు శాఖధిపతి డా।। కొడాలి సోమసుందరావు**



గుడివాడ : పుస్తక పఠనం ఎంతగానో జ్ఞానాభివృద్ధికి దోహదం చేస్తుందని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విశ్రాంత తెలుగు శాఖధిపతి డా।।కొడాలి సోమసుందరరావు తెలిపారు. బుధవారం షా గులాబ్ చంద్ ప్రథమశ్రేణి శాఖ గ్రంధాలయములో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో రెండవ రోజు పుస్తక ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సమాజం నుండి కొంత జ్ఞానాన్ని నేర్చుకుని పుస్తక పఠనం ద్వారా దానిని మరింత అభివృద్ధి చేసుకుంటారన్నారు. ఎందరో మహానుభావులు తమ జీవితాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో గ్రంథాలయాల పుస్తకాలు ఎంతగానో ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బీరం వెంకటరమణ, తెలుగుభాష వికాస సమితి అధ్యక్షులు డి అర్.బి.ప్రసాద్ , గ్రంధాలయ సిబ్బంది టి.ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు రాజేంద్రనగర్‌లోని గ్రంధాలయంలో గ్రంధాలయం వారోత్సవాలు సందర్భంగా స్థానిక రాజేంద్రనగర్‌లో మాజీ ఉద్యోగి అవిరినేని వెంకటేశ్వరరావు గ్రంథాలయ పితామహకుడు అయ్యంకి వెంకటరమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయధికారి పి.శాంతి, నిర్వహులు అట్లూరి తిరుమలరావు, గుర్రం వెంకటేశ్వరరావు, వై.సరోజ. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అందమైన విశాఖలో ఆందోళన..!

**ఊపిరాడకుండా చేస్తున్న వాయువు.. అత్యంత నాసిరకంగా గాలి నాణ్యత**

ఆంధ్రప్రదేశ్, నవంబర్15 విశాఖ: ఆమాటకొస్తే ప్రపంచం లోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న నగరాలలో ఒకటి. దేశం లో అత్యంత వేగంగా ఎదుగుతున్న 9 వ నగరం కాగా ప్రపంచం లో 50 వ నగరంగా గుర్తింపు పొందింది. అదే సమయంలో అంతకుమించి అత్యంత కాలుష్య నగరంగా నూ గుర్తింపు పొందుతుండడం ఇప్పుడు విషాదాన్ని కలిగిస్తోంది. అసలే వైజాగ్ పోర్ట్ తో పాటు నగరం లో ఫార్మా కంపెనీలు, ఇతర పరిశ్రమల పొల్యూషన్ కు తోడు తాజాగా దీపావళి రోజున విశాఖ ను కాలుష్యం కమ్మేసింది. రంగురంగుల బాణసంచా వెలుగుల వెనుక భయానక నిజాలు ప్రస్తుతం అందరినీ కలవరపెడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖ దేశంలోని మహా నగరాలలో ఒకటి. ఈ విషయంలో రెండవ మాటకు తావు లేదు. ఆసియా ఖండంలోనే శరవేగంగా అభివృద్ధి చెందే సిటీగా విశాఖకు పేరు ఉంది. ఒకవైపు కాస్మోపాలిటన్ కల్చర్, మరొకవైపు అద్భుతమైన సముద్ర తీరం, దట్టమైన తూర్పు కనుమల పర్వత శ్రేణులు, దట్టమైన అటవీ ప్రాంతాలతో దేశంలో టాప్ టెన్ సిటీలలో విశాఖ ఒకటిగా ముందుకు వెళ్తోంది. ఇది ఎంతటి ఆనందం కలిగించే అంశమో అంతే విషాదాన్ని కలిగించే అంశాలు కూడా అంతే స్థాయిలో ఉన్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం అని ఎంత పేరు గడించిందో అంతే స్థాయిలో అత్యంత కాలుష్య నగరాలలో కూడా దేశం లో టాప్ టెన్ లో విశాఖ ఉండడం ఇప్పుడు కలవర పెడుతోంది. ముందే విశాఖ పోర్ట్ వల్ల వచ్చే కాలుష్యానికి, ఫార్మా, ఆటోనగర్, ఇతర పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం ఒకవైపు, మరొకవైపు నగరం బౌల్ షేప్ లో ఉండడం, చుట్టూ కొండలు ఉండడం తో కాలుష్యం బయటకు వెళ్ళకుండా నగరాన్నే చుట్టుముట్టి ఇక్కడే ఉండిపోవడం వల్ల దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది.

ఈ ఏడాది గాలి నాణ్యత ప్రమాదకర స్థాయిలో

ఇలా అసలే కాలుష్య కోరల్లో ఉండే విశాఖ లో దీపావళి టపాసుల ప్రభావంతో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రమాదకర స్థాయికి వెళ్ళింది. ఈ ఏక్యూఐ ఏకంగా 308 కు చేరింది. దీపావళి రోజు దేశవ్యాప్తంగా 245 నగరాలు, పట్టణాల్లోని గాలి నాణ్యతను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి– సీపీసీబీ అనలైజ్ చేస్తే దిమ్మ తిరిగే వాస్తవాలు వెలుగు చూశాయి. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం రాత్రి 10.30 గంటల వరకు సగటును పరిగణలోకి తీసుకుంటే దేశం లో మొత్తం 53 నగరాలు, పట్టణాలలో గాలి నాణ్యత వెరీ పూర్ కేటగిరీలో ఉండడం, .ఆ జాబితాలో విశాఖపట్నం కూడా ఉండటం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ లో ఎనిమిది నగరాలు, పట్టణాల్లో శాంపిల్స్ ను సేకరించగా అత్యధికంగా చిత్తూరు 348 పాయింట్లతో ఉండగా ఆ తర్వాత విశాఖ లో ఏక్యూఐ ఏకంగా 308గా నమోదైంది.

గత ఏడాది దీపావళి కు ఏ క్యూ ఐ 233 మాత్రమే..

ఎయిర్ క్వాలిటీ ని నిర్ధారించే పార్టికలేట్ మ్యాటర్ – పీఎం 2.5 మైక్రాన్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసం గల కణాలు ను కాలుష్యానికి ముఖ్య కారకాలుగా సీపీసీబీ గుర్తిస్తుంది. గతేడాది ఇదే సమయానికి నగరంలో ఈ గాలి నాణ్యత 233గా నమోదు కాగా ఇప్పుడు అది 308 కి చేరడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

## బొజ్జల సుధీర్ రెడ్డి,బొజ్జల రిషితమ్మకు రుద్రాక్ష మొక్క బహూకరణ....

**కన్నావరం హరిబాబు...**
**గాండ్ల బీసీ సాధికార సమితి సభ్యులు....**



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి :తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వివాహ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం ఆ పార్టీ గాండ్ల సాధికార కమిటీ సభ్యులు కన్నావరం హరిబాబు రుద్రాక్ష మొక్క బహూకరించారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులోని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వగృహంలో ఈ మొక్క అందించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రుద్రాక్ష మొక్క బహూకరించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. కన్నావరం హరిబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి పాల్గొన్నారు.

## నిరంతరం సాధన చేస్తే ఏదైనా సాధ్యమే: ప్రొఫెసర్ శివరామిరెడ్డి

రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి :విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక విజ్ఞానం పట్ల నిరంతరం సాధన చేస్తే ఏదైనా సాధ్యమేనని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ శివరామిరెడ్డి అన్నారు. బుధవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. నాసా లో పాలుగోన్న వంద మంది విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాసా పోటీలో పాల్గొనే విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచి పాఠశాలకు జాతీయ స్థాయి లో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, అందుకు తగ్గట్టు ఉపాధ్యాయులు తల్లి దండ్రులు విద్యార్థులను తీర్చి దిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ కుటుంబరావు, వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకట సుబ్బయ్య , సి ఇంచార్జి శ్రీనివాసులు , నాసా ఇంచార్జి శ్వేతా, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పెంపొందించేవే గ్రంథాలయాలు

రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి : విజ్ఞానాన్ని పెంపొందించేవే గ్రంథాలయాలు అని రాష్ట్ర పౌర గ్రంధాలయాల ఉప సంచాలకులు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాజంపేటలో ఉన్నటువంటి గ్రంథాలయానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలను చదవడం జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. అనంతరం జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. వారం రోజులు పాటు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, మ్యూజికల్ చైర్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

# సర్కార్ స్కూళ్లలో డిజిటల్ క్లాసులు

ఒంగోలు, నవంబర్ 15, :ప్రజాపాలన ప్రతినిధి :ఏపీ ప్రభుత్వ బడుల్లో చాక్‌పీస్‌లకు గుడ్ బై చెప్పే రోజులు వచ్చేశాయి. చాక్‌పీస్, బ్లాక్ బోర్డులతో పని లేకుండా ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్ బోధన అందుబాటులోకి రానుంది. ఇప్పటివరకూ క్లాస్ రూమ్ లో టీచర్స్ బ్లాక్, గ్రీన్ బోర్డులను ఉపయోగిస్తూ పాఠాలు చెప్పేవారు. ఇక పై అలా కాకుండా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ప్రైవేట్ బడులకు ధీటుగా పూర్తి స్థాయిలో ప్రభుత్వ స్కూల్స్ లో బోధనా పద్ధతుల్లో సముల మార్పులు రానున్నాయి. ఒకప్పుడు ప్రభుత్వ బడులంటే సరైన మౌలిక వసతులే వుండవు అనే పరిస్థితి నుండి ప్రభుత్వ బడులంటేనే ప్రత్యేకంగా మాట్లాడుకునే రోజులు రానున్నాయి.ప్రైవేట్ పాఠశాలలతో పోల్చుకునే కాలం పోయి ప్రభుత్వ బడుల్లో కుడా సీట్ల కోసం క్యు కట్టే రోజులు రానున్నాయి. దీనంతటికీ కారణం చకచకా మారుతున్న డిజిటలైజేషన్ విధానమే.. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లోనే లేని విధంగా ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ డిస్‌ప్లే అంటే ఐఎఫ్‌పీడీలను ప్రభుత్వ పాఠశాలల్లో ఏపి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. దీని ద్వారా బ్లాక్, గ్రీన్ బోర్డుల ద్వారా పాఠాలు చెప్పే విధానం పోయి స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పీ డిస్‌ప్లేలను వినియోగించి చెప్పనున్నారు. ఇప్పటికే చాలా వరకు అందుబాటులోకి వచ్చిన ఈ విధానం ఇకపై పూర్తి స్థాయిలో మారనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠాశాలల్లో ఇప్పటికే 30,715 ఐఎఫ్‌పీలు అందుబాటులో ఉన్నాయి. ఇవే కాకుండా ఈ డిసెంబర్ నాటికి మారో 32 వేల స్క్రీన్స్ తో కలిపి మొత్తం 62 వేల స్క్రీన్స్ అందుబాటులోకి రానున్నాయి. అలాగే ట్యాబ్ ల పంపిణీ కుడా 10 లక్షలకు చేరుతుంది.దీంతో దేశంలోనే ప్రభుత్వ బడుల్లో పూర్తి స్థాయి టెక్నాలజీని అనుసరిస్తున్న రాష్ట్రంగా ఏపి నే ఉంటుంది. ఇప్పటికే ఈ ఏడాది ప్రారంభం లోనే 4,800 హై స్కూల్స్ లొ 6 నుండి 10 వ తరగతి క్లాసెస్ కు సెక్షన్ కు ఒకటి లెక్కన మొత్తం 30,715 ఐఎఫ్ పీ స్కిన్స్ అందుబాటులోకి వచ్చాయి. ప్రాథమిక స్కూల్స్ లొ 60 మెంబెర్స్ స్టూడెంట్స్ కు ఒక స్మార్ట్ టివి లెక్కన 10,038 టీవీలు రెండో దశలో 32 వేల ఐఎఫ్‌పీ లు,22 వేల స్మార్ట్ టీవీ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయి. వచ్చే నెలాఖరున పూర్తి స్థాయిలో అన్ని చోట్ల అందుబాటులోకి వచ్చే విధంగా అడుగులు పడుతున్నాయి.

# జేసీ బ్రదర్స్ కు చావో, రేవో..!

అనంతపురం,నవంబర్ 15, :ప్రజాపాలన ప్రతినిధి : ఉమ్మడి అనంతపురం జిల్లా తాడిపత్రి పేరు చెప్పగానే టక్కున గుర్తొచ్చేది జెసి బ్రదర్స్. తాడిపత్రి నియోజకవర్గం లో సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విజయం జేసీ కుటుంబానిదే అవుతుంది. అటువంటిది 2019 ఎన్నికల్లో ఆ కుటుంబం ఓడిపోయింది. తాడిపత్రి అసెంబ్లీలో వైయస్సార్ సీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతిలో జేసీ ప్రభాకర్ కుమారుడు అస్మిత్ రెడ్డి ఓడిపోయారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండడంతో జేసీ కుటుంబం తాడిపత్రిలో కోల్పోయిన పట్టును సాధించాలని ఎంతో పట్టుదలగా ఉంది. తాడిపత్రి నియోజకవర్గంలో పెద్దవడుగూరు మండలం జెసి కుటుంబానికి ఎంతో పట్టున్న ప్రాంతం. ఈ మండలంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు అధికంగా ఉండటమే కాకుండా చాలా కాలంగా జేసి దివాకర్ రెడ్డి వెంట వీరందరూ నడిచేవారు. వైఎస్ఆర్సిపి నాయకుడు కేతిరెడ్డి పెద్దారెడ్డి నాలుగున్నర సంవత్సరాల కాలంలో మండలాల వారీగా పట్టు సాధించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల పేరుతో అన్ని



సామాజిక వర్గాల ప్రజలకు దగ్గర అయేందుకు ప్రయత్నం చేస్తూ వస్తుంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి అధికారంలో ఉండి కూడా.. ప్రతిపక్ష నేత లాగా పాదయాత్ర చేస్తూ జనం మధ్యలో ఎక్కువ సమయం గడుపుతున్నారు. జగనన్న సురక్ష, గడపగడపకు వైసిపి ఇలా అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఉండేలా ఆయన కార్యక్రమాలను ప్లాన్ చేసుకున్నారు. గ్రామాల్లో కంటే తాడపత్రి టౌన్‌లో జేసీ కుటుంబం ఎక్కువ కార్యక్రమాలు చేస్తూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ వస్తున్నారు. తాడిపత్రి లో గడచిన మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు ఈ మున్సిపల్ ఎన్నికల్లో తాడిపత్రి పట్టణంలో జేసీ కుటుంబానికి ఎంత పట్టు ఉందో ఈ విజయంతో అందరికీ తెలిసింది. అయితే ప్రస్తుతం మండలాల వారీగా గ్రామాలలో కుటుంబం పట్టు సాధించేందుకు తీవ్రమైన ప్రయత్నాలు మొదలుపెట్టింది. గ్రామాల్లో పట్టు సాదించేందుకు మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి రంగంలోకి దిగారు. గత ఎన్నికల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి, జెసి దివాకర్ రెడ్డి ఎన్నికల బరిలో నుంచి తప్పుకోవడంతో తమ వారసులను ఎన్నికల బరిలో నిలిపారు. జేసీ దివాకర్ రెడ్డి కొడుకు జెసి పవన్ రెడ్డిని అనంతపురం పార్లమెంటుకు, జెసి ప్రభాకర్ రెడ్డి కొడుకు అస్మిత్ రెడ్డిని తాడపత్రి అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అధికారం కోల్పోయాక నాలుగున్నర సంవత్సరాలు కాలంలో కొన్ని రోజులపాటు దివాకర్ రెడ్డి అనారోగ్యంతో వివిధ కారణాలవల్ల నియోజకవర్గానికి దూరంగా ఉంటూ వచ్చారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండడంతో పూర్తిస్థాయిలో దివాకర్ రెడ్డి రాజకీయాలలో ఇన్వాల్వ్ అవుతూన్నారు. దివాకర్ రెడ్డి నియోజకవర్గంలో విస్తృతంగా పరిచయాలు ఉన్నాయి. దివాకర్ రెడ్డి అంటే నియోజకవర్గం లో ప్రజలకు అమితమైన గౌరవం మర్యాద ఇస్తారు.

పెద్దవడుగూరు మండలంలో పట్టు నిలుపుకునేందుకు జేసీ బ్రదర్స్ తో పాటు అస్మిత రెడ్డి ముగ్గురు ఓ సమావేశానికి హాజరు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పెద్దవడుగూరు మండలంలో తీవ్ర వర్షాభావం కారణంగా నీటి ఎద్దడి నెలకొంది. తాగునీటి కోసం కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. పెద్దవడుగూరు మండలంలోని హెచ్ ఎల్ సి కింద సాగుతున్న పంటకు నీరు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని రైతులతో ఉద్యమం చేసేందుకు వివిధ ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో సమావేశాన్ని నిర్వహించారు. దీనికి మండలానికి సంబంధించిన ముఖ్య నాయకులు తో పాటు స్థానిక రైతులు ప్రజలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఉన్న అన్ని మండలాల్లోనూ జేసీ బ్రదర్స్ తో పాటు జేసీ అస్మిత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేపట్టనున్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. పరిస్థితులను బట్టి మండలాల వారీగా సమీక్షలు సమావేశాలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. నియోజకవర్గంలో నీటి ఎద్దడి సమస్య విషయంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో జనాన్ని తమ వైపు తిప్పుకునే ప్రయత్నం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఈసారి ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించాలని జెసి కుటుంబం దృఢ సంకల్పంతో ఉంది. తాడిపత్రిలో బలం లేకపోతే ప్రయోజనం ఉండదనే ఉద్దేశంతో మొత్తం కుటుంబం జనం మద్దతు కోసం ప్రయత్నిస్తోంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి సైతం వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా ఉండేందుకు తనదైన శైలిలో ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ వస్తున్నారు

# 21 కులాలు బీసీ గొడుగు క్రిందకు...

ఏలూరు, నవంబర్ 15, :ప్రజాపాలన ప్రతినిధి :ఏపీ ప్రభుత్వం బీసీ ఉపకులాలకు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే బీసీలుగా పరిగణించే 21 కులాలు, ఉపకులాలకు భౌగోళిక పరిమితులను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రాంతం, భౌగోళిక పరిమితులు లేకుండా ఆ 21 కులాలు, ఉపకులాలను రాష్ట్ర వ్యాప్తంగా బీసీలుగా పరిగణించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఏపీలో 138 కులాలను వెనుకబడిన తరగతులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వీటిలో 21 కులాలపై భౌగోళిక పరిమితులు ఉన్నాయి. కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల వారీగా ఈ 21 కులాలను బీసీలుగా పరిగణిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో బీసీలుగా పరిగణించడంలేదు.దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ 21 కులాలకు ప్రాంతం, భౌగోళిక పరిమితిని తొలగించాలని నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రమంతటా వీరిని బీసీలుగా గుర్తించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ 21 కులాలు, ఉపకులాలకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చింది. అయితే రాయలసీమ ప్రాంతంలో కల్లుగీతపై ఆధారపడిన శెట్టి బలిజ కులానికి మాత్రం ఇది వర్తించదని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయంపై ఆయా వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతుంది. ఆ 21 కులాలివే!

బీసీ-ఏ గ్రూపులో ఆరు కులాలు, వాటి ఉపకులాలకు భౌగోళిక పరిమితులు తొలగించారు. పాల ఏకరీ, ఏకిల, వ్యాకుల, కురకుల, పొందర, సామాంతుల (సామంత, సౌంటియా), ఏకిరి, నయనివారు, పాలేగారు, తొలగరి, కవలి, ఆసాదుల, కెవుట (కెవుటో, కెవిటి) కులాలను బీసీ జాబితాలో చేర్చారు.బీసీ-బి గ్రూపులో నాలుగు కులాలు, వాటి ఉపకులాలను చేర్చారు. గౌడ (ఈడిగ, గౌడ, గమల్లా), అచ్చుకట్లవాండ్లు, కలాలీ, గౌండ్ల, శెట్టి బలిజ (రాయలసీమలో తప్ప), కుంచిటి వక్కలింగ (వక్కలింగ, కుంచిటిగ), గుడ్ల కులాలను బీసీ జాబితాలో చేర్చారు.బీసీ-డి గ్రూపులో 11 కులాలు, వాటి ఉపకులాలు చేర్చారు. మున్నూరు కాపు, పోలినాటి వెలమ, సదర, అరవ, నగరాలు, అయ్యరక, ముదలర్, ముదిలియర్, బెరి వైశ్య (బెరి శెట్టి), అతిరాస, కుర్మి, కలింగ వైశ్య కులాలను బీసీ లిస్ట్ లో చేర్చారు.

# కొలిక్కి వస్తున్న పొత్తులు

గుంటూరు, నవంబర్ 15, : ప్రజాపాలన ప్రతినిధి :స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టయిన తరువాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటూ వస్తోన్నాయి. టీడీపీకి అండగా నిలవాలని జనసేన నిర్ణయించుకుంది. వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామంటూ స్వయంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో.. ఇదివరకు టీడీపీ-జనసేన సమన్వయ కమిటీ రాజమండ్రిలో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఉమ్మడి మేనిఫెస్టోపై ఈ రెండు పార్టీల నేతలు చర్చించారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడానికి రూపొందించుకోవాల్సిన వ్యూహాలపై కసరత్తు మొదలుపెట్టారు.దీనికి కొనసాగింపుగా నేటి నుంచి టీడీపీ-జనసేన నియోజకవర్గస్థాయిలో సమన్వయ కమిటీలు సమావేశం కానున్నాయి. నేటి నుంచి మూడు రోజుల పాటు అంటే 16వ తేదీ వరకు కొనసాగుతాయి. 17వ తేదీ నుంచి ఈ రెండు పార్టీల నాయకులు కూడా నియోజకవర్గ స్థాయిలో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నాయి. నియోజకవర్గ స్థాయిలో మున్ముందు చేపట్టబోయే ఉమ్మడి ప్రచారం కోసం జనసేన ఇన్‌ఛార్జీలను కూడా నియమించింది. మొత్తం 175 స్థానాల్లో ఇన్‌ఛార్జీలను ఏర్పాటుచేసింది. దీనికి సంబంధించిన ఓ జాబితాను జనసేన విడుదల చేసింది. దీన్ని పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌గా పరిగణిస్తామని తెలిపింది. ఇదివరకే ఉమ్మడి మేనిఫెస్టోలో పొందుపర్చాల్సిన అంశాలపై టీడీపీ-జనసేన కమిటీ మధ్య ఏకాభిప్రాయం ఏర్పడిన విషయం తెలిసిందే. ఇందులో మొత్తంగా 11 అంశాలను చేర్చారు. వాటికి ఈ రెండు పార్టీల అగ్ర నాయకత్వం నుంచి అంగీకారం లభించింది. ఇందులో- బీసీలకు రక్షణ చట్టం, రాజధానిగా అమరావతి కొనసాగింపు, పేదలందరికీ ఉచితంగా ఇసుక సరఫరా.. వంటివి ఉన్నాయి. సీట్ల పంపిణీ వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నియోజకవర్గ సమావేశంలో పార్టీల బలబలాలను అంచనా వేసిన తరువాత దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 35 నుంచి 40 సీట్ల వరకు జనసేన డిమాండ్ చేయొచ్చనే ప్రచారం జరుగుతోంది. రాయలసీమ, దక్షిణాంధ్ర, కోస్తా, ఉతర కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పోటీ చేయాల్సిన నియోజకవర్గాలపై ఓ అవగాహనకు వచ్చారని చెబుతున్నారు

# టిడ్కో పాపం ఎవరిది...?

విజయవాడ, నవంబర్ 15, :ప్రజాపాలన ప్రతినిధి :టిడ్కో ఇళ్ల పథకం విషయంలో లబ్ధిదారులు దారుణ వంచనకు గురయ్యారు. తిలాపాపం తలోపిడికెడు అన్నట్టు టిడ్కో ఇళ్ల విషయంలో చంద్రబాబుతో పాటు జగన్ సర్కార్ నిర్లక్ష్య వైఖరి కూడా ఉంది. కిస్తీలు చెల్లించ లేదంటూ బ్యాంకు నుంచి ఏకంగా లబ్ధిదారులకు స్వాధీన హెచ్చరిక రావడం ఆందోళన కలిగిస్తోంది. అసలు గృహప్రవేశమే చేయని ఇంటికి ఎలా కిస్తీలు చెల్లించాలంటూ లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. కానీ బ్యాంకులు మాత్రం 21 మంది పేర్లతో పత్రికల్లో ప్రకటనలు జారీ చేయడం ఆందోళన కలిగిస్తోంది. టిడిపి ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ సింహభాగం సాయంతో టిట్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇళ్లు నిర్మించాలని భావించారు. కానీ సకాలంలో చంద్రబాబు సర్కార్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయింది. మూడు కేటగిరిలో టిట్కో ఇళ్లు నిర్మించాలని నిర్ణయించారు. కేటగిరి 1 కింద 300 చదరపు అడుగుల ప్లాట్లను



ఉచితంగా ఇస్తామని, కేటగిరి2 లో 365 చదరపు అడుగుల ప్లాట్లకు రూ.3.15 లక్షలు, 430 చదరపు అడుగుల ప్లాట్లను రూ.3.65 లక్షలను బ్యాంకుల వద్ద లబ్ధిదారులకు రుణాలు ఇప్పించారు. సరిగ్గా ఎన్నికల ముంగిట 2018లో ఈ ప్రక్రియ పూర్తయింది. కానీ ఇళ్ల నిర్మాణాలను మాత్రం పూర్తి చేయలేకపోయారు. ఇంతలో ఎన్నికలు రావడం.. అధికార మార్పిడి జరగడం పూర్తయ్యింది. కానీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో వైసీపీ సర్కార్ ఇళ్ల నిర్మాణంపై పెద్దగా దృష్టి పెట్టలేదు. దీంతో ఎడతెగని జాప్యం జరిగింది.ఈ ఇళ్ల విషయంలో వైసీపీ సర్కార్ పై తీవ్ర విమర్శలు రావడంతో సీఎం జగన్ స్పందించాల్సి వచ్చింది. ఈ ఏడాది మేలో టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేసినట్లు ప్రకటించి? చేతిలో రెండు పట్టాలు పెట్టి మమ అనిపించారు. కానీ ఇంతవరకు లబ్ధిదారులు గృహప్రవేశం చేయలేదు. పెండింగ్ పనులు పూర్తి చేయకపోవడమే అందుకు కారణం. కానీ గృహ స్వాధీన పత్రాలపై ముందుగానే అధికారులు లబ్ధిదారులతో సంతకం చేయించారు. వాటిని సంబంధిత బ్యాంకు అధికారులకు అందజేశారు. ఇంకా గృహప్రవేశమే చేయని నేపథ్యంలో సులభ వాయిదా పద్ధతిలో లబ్ధిదారులు రుణాలు కట్టలేదు. దీంతో రుణ ఎగవేత దారులుగా భావించి బ్యాంకులు నోటీసులు జారీ చేస్తున్నాయి. ఏకంగా పత్రికల్లో ప్రకటనలు ఇస్తున్నాయి. దీంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది.ఈ ఏడాది జూలై 1 నుంచి రుణ బకాయిలు చెల్లించని కారణంగా.. సంబంధిత లబ్ధిదారుల ప్లాట్లను స్వాధీనం చేసుకుంటామని బ్యాంకులు పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విశేషం. అయితే పత్రికల్లో తమ పేర్లను చూసి లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. అప్పుడు చంద్రబాబు సర్కార్ ఇళ్ల నిర్మానాన్ని పూర్తి చేయకుండా మోసం చేయగా.. ఇప్పుడు జగన్ సర్కార్ వాటిని పూర్తి చేయకుండానే బ్యాంకులకు స్వాధీన పత్రాలు సమర్పించడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలకు నమ్మి నిలువునా మోసపోయామని.. రుణ ఎగవేతదారులుగా మిగిలిపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మేకపోతు గాంభీర్యమేనా...?

కడప, నవంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి ::ఏపీలో అధికార వైసిపి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. ప్రజలకు ఎన్నో చేశాం.. తమకు తిరుగు లేదని చెబుతున్న నాయకులు.. ఇప్పుడిప్పుడే వాస్తవాలు తెలుసుకుంటున్నారు. పార్టీ పరంగా చేపడుతున్న ఏ కార్యక్రమమూ అనుకున్న స్థాయిలో సక్సెస్ కాలేదు. సామాజిక సాధికార బస్సు యాత్ర ఆశించిన స్థాయిలో ఫలితం ఇవ్వలేదు. కీలక నియోజకవర్గాల్లో చేపట్టిన బస్సు యాత్రకు ప్రజలు ముఖం చాటేయడం కనిపించింది. అటు అంతర్గత సర్వేలు పార్టీ హై కమాండ్కు కలవర పెడుతున్నాయి. ఇటీవల నెలకొన్న రాజకీయ పరిస్థితులు వైసీపీ గ్రాఫ్ ను గణనీయంగా తగ్గించాలని పరిశీలకు అభిప్రాయ పడుతున్నారు.అవినీతి కేసుల్లో చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. మధ్యంతర బెయిల్ పై వచ్చారు. అయితే ఈ విషయంలో రాజకీయ కక్ష సాధింపు ధోరణి కనిపిస్తోందని విమర్శలు ఉన్నాయి. పాలనను గాలికి వదిలేసి రాజకీయ అంశాలకే జగన్ ప్రాధాన్యమిచ్చారన్న టాక్ ఉంది. అయితే దీనిని నిజం చేస్తున్నట్టు వైసిపి నేతల ప్రకటనలు ఉండడం విశేషం. మేం ఎంత చెబుతున్నా.. చంద్రబాబు విషయంలో ప్రజలు ఎందుకు నమ్మడం లేదని? జగన్ తర్వాత శక్తివంతుడైన సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వ్యక్తులు చెబుతుండడం వైసిపి స్థితిని తెలియజేస్తోంది. అంతర్గత సర్వేల్లో వచ్చిన ఫలితాలకు అనుగుణంగానే.. ఆయన మాట్లాడుతున్నారన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.ఇటీవల జాతీయ మీడియా సంస్థల పేరిట వెల్లడైన సర్వేల ఫలితాలు.. వాస్తవానికి దూరంగా ఉన్నాయి.

రాష్ట్రంలో ఏకపక్ష విజయాన్ని ఆ సంస్థలు వైసిపికి కట్టబెట్టాయి. వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. క్షేత్రస్థాయిలో వైసిపి పై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది.ఇటువంటి తరుణంలో వైసీపీకి ఏకపక్ష విజయం సాధ్యమా? అన్న ప్రశ్న సామాన్యుల నుంచి సైతం వినిపించింది. అందుకే జాతీయ సంస్థల పేరిట వెల్లడవుతున్న సర్వేల విషయంలో ఏపీ ప్రజలు లైట్ తీసుకుంటున్నారు. వాస్తవానికి అంతర్గత సర్వేల్లో వైసీపీకి ప్రమాద ఘంటికలు మోగుతున్నట్లు కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయం అనుమానమే అన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం వైసీపీ ప్రమాదంలో ఉందని.. ఇదే ట్రెండ్ కొనసాగితే పుట్టి మునగడం ఖాయమని మంత్రుల సైతం అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు. జగన్ బయటకు రాకుండా.. బస్సు యాత్రల పేరిట తమను పంపిస్తే చాలదని.. ఆయన ప్రజల్లోకి రాకుండా తామేమి చేయలేమని వైసిపి నేతల నుంచి నిట్టూర్పు మాటలు వినిపిస్తున్నాయి.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 16, నవంబరు 2023

# వృద్ధులకు కేంద్రం అన్యాయం

మన దేశంలో 70 ఏళ్ల తర్వాత బీమా సౌకర్యం లేదు. బ్యాంకు లోన్ వసతి లేదు. డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వరు. ఎలాంటి పని దొరకదు. కేవలం ఇతరులపై ఆధారపడి బతకమంటారు. 60- 65 ఏళ్ల దాకా వారు ఇన్సూరెన్స్ ప్రీమియంలు, అన్నీ రకాల పన్నులు చెల్లించారు. ఈ వయసులో వారిని ఏ బీమా స్కీమ్ ఆదుకోదు. రైళ్లలో 50% రాయితీలను తొలగించారు. మరో వైపు చూస్తే రాజకీయాల్లో ఉన్న ముసలివాళు ్ళ ఎంఎల్ఎలు, ఎంపిలు, మంత్రులు అవుతున్నారు. పదవి ముగిశాక పెన్షన్లు పొందుతున్నారు. వీరి మాదిరే దేశంలోని వృద్ధులకు కూడా ఆర్థిక అవసరాలు ఉంటాయి కదా! మరి వారికి పెన్షన్ ఎందుకివ్వరు. పిల్లలపై ఆధారపడే దౌర్భాగ్య పరిస్థితి వారికెందుకు. ఒకవేళ పిల్లలు చేరదీయకపోతే వారు ఎలా బతకాలి.రాజ్యసభలో 8 ఫిబ్రవరి రోజున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సమాజ్ వాది పార్టీ సభ్యురాలు జయా బచ్చన్ సభలో లేవనెత్తిన అంశాలు ఆనాడే అందరి దృష్టిని ఆకర్షించాయి. మహిళలకు, పారిశుద్ధ కార్మికులకు, సీనియర్ సిటిజన్లకు ఈ ప్రభుత్వం ఏం చేసిందని ఘాటుగానే ఆమె ప్రశ్నించారు. నిర్భయ చట్టం అమలుకు బడ్జెట్ కేటాయింపులో తగ్గింపు శోచనీయమని అన్నారు. అయితే ఆమె దేశంలో ముసలివాళ్ల పట్ల చూపిన వ్యక్తిగత సానుభూతి, ఆయా వర్గాలను ఆకట్టుకుంది. వృద్ధుల వాట్సా ప్ గ్రూపుల్లో, వెబ్ సైట్లలో ఆమె ప్రసంగ పాఠాన్ని ప్రచారంలోకి తెచ్చారు. అలా అప్పుడప్పుడు కనబడే జయా బచ్చన్ వృద్ధుల పట్ల ఆవేదన ఇప్పుడు మరోసారి తెరపైకి వచ్చింది.నవంబర్‌లో 5 రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టి లో పెట్టుకొని కొన్ని సామాజిక మాధ్యమాల్లో వృద్ధులపై ఆనాడు ఆమె లేవనెత్తిన వాక్యాలు చక్కర్లు కొడుతున్నాయి. తెలంగాణ మినహా రాజస్థాన్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరాం రాష్ట్రాలు ఉత్తర భారత్‌కి చెందినవి కాబట్టి ఆ ప్రాంతాల్లో సీనియర్ సిటిజన్లలో కేంద్రంలోని బిజెపి తమకు ఏమి చేసింది అనే కోణంలో ఈ మాటలు ప్రాచుర్యాన్ని పొందుతున్నాయి. నిజానికి జయా బచ్చన్ తన తొమ్మిది నిమిషాల ప్రసంగంలో వివిధ అంశాలతో పాటు సీనియర్ సిటిజన్ల ప్రస్తావన తెచ్చారు. అయితే ఆ మర్నాడు ఆమె ప్రసంగ పూర్తి పాఠంగా ప్రచురించిన వార్తలో వృద్ధులకు సంబంధించిన చాలా అంశాలున్నాయి. అఖిల భారత మాజీ సైనికుల సంఘా మోర్చా వెబ్ సైట్‌లో సెప్టెంబర్‌లో పోస్ట్ చేసిన సమాచారం ఇలా ఉంది. సీనియర్ సిటిజన్లను చంపేయండి! అని ఆమె అన్నట్లుగా దీనికి శీర్షిక పెట్టారు. ఇప్పుడు దేశంలో వున్న 15 కోట్ల వృద్ధుల జనాభా వచ్చే 20 ఏళ్లలో రెట్టింపవుతుంది. వీరి సంక్షేమం కోసం ప్రభుత్వం ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. 65 ఏళ్లు పైబడిన ఈ దేశ నిర్మాతలకు కేంద్ర ప్రభుత్వం ఇంతకాలం ఏ సదుపాయాలూ కల్పించలేకపోతున్నందున వారిని చంపేయండి. సరిపోతుంది అని జయాబచ్చన్ రాజ్యసభలో ఆవేశంగా, ఆవేదనతో అన్నట్లు ఇందులో పేర్కొన్నారు.

ఆమె లేవనెత్తిన అంశాల్లో ప్రధానమైనవి ఇలా ఉన్నాయి. మన దేశంలో 70 ఏళ్ల తర్వాత బీమా సౌకర్యం లేదు. బ్యాంకు లోన్ వసతి లేదు. డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వరు. ఎలాంటి పని దొరకదు. కేవలం ఇతరులపై ఆధారపడి బతకమంటారు. 60- 65 ఏళ్ల దాకా వారు ఇన్సూరెన్స్ ప్రీమియంలు, అన్నీ రకాల పన్నులు చెల్లించారు. ఈ వయసులో వారిని ఏ బీమా స్కీమ్ ఆదుకోదు. రైళ్లలో 50% రాయితీలను తొలగించారు. మరో వైపు చూస్తే రాజకీయాల్లో ఉన్న ముసలివాళ్ళు ఎంఎల్ఎలు, ఎంపిలు, మంత్రులు అవుతున్నారు. పదవి ముగిశాక పెన్షన్లు పొందుతున్నారు. వీరి మాదిరే దేశంలోని వృద్ధులకు కూడా ఆర్థిక అవసరాలు ఉంటా యి కదా! మరి వారికి పెన్షన్ ఎందుకివ్వరు. పిల్లలపై ఆధారపడే దౌర్భాగ్య పరిస్థితి వారికెందుకు. ఒకవేళ పిల్లలు చేరదీయకపోతే వారు ఎలా బతకాలి. ఈ వృద్ధులు ప్రభుత్వాలకి వ్యతిరేకంగా పోవాలని అనుకుంటే ఎన్నికల్లో ఫలితాలను తారుమారు చేయగలరు. వారిని ఇలాగే అశ్రద్ధ చేస్తే వారు దేనికైనా సిద్ధపడతారు. జీవితంలో ఎన్నో ఎన్నికల్లో పాల్గొని నేతల రాతలు మార్చి న వీరిని తక్కువగా అంచనా వేయవద్దు. సమాజంలోని ఎన్నో వర్గాలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వాలు వృద్ధుల కోసం ప్రత్యేక పథకాలు తేవాలి. బ్యాంకుల్లో పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లు తగ్గించి వారి ఆదాయానికి గండి కొడుతున్నారు.ఎందరో కొందరు పదవీ విరమణ పెన్షన్ పొందుతుంటే వారి నుంచి ఆదాయపు పన్ను వసూలు చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం 60 ఏళ్ళు నిండిన పురుషులకు, మహిళలకు పెన్షన్ ఇవ్వాలి. బస్, రైలు, విమాన సర్వీసుల్లో రాయితీలు కావాలి. బతికున్నంత కాలం బీమా సౌకర్యాన్ని ఇస్తూ ప్రభుత్వమే కిస్తులు చెల్లించాలి. కోర్టు కేసుల్లో వృద్ధులకు సంబంధించిన వాటిని పదే పదే వాయిదాలు వేయకుండా తొందరగా విచారణ పూర్తి చేయాలి. వృద్ధుల నిలయాలను ఊరూరా ఏర్పాటు చేయాలి. పదిహేనేళ్ల తర్వాత తుక్కుగా పరిగణించే కార్ల విషయంలో వృద్ధులకు వెసులుబాటు కల్పించాలి. వారివి వాణిజ్య వాహనాలు కానందున అవి తిరిగిన దూరాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలి. ఈ వయసులో మరో కారును కొనలేరు కాబట్టి రద్దు చేసిన వాహనానికి బదులుగా వృద్ధులకు కొత్తవి అందివ్వాలి.జయా బచ్చన్ పేరిట ప్రచారంలో ఉన్న ఈ డిమాండ్లు న్యాయమైనవే. ప్రభుత్వ ఉద్యోగాలు చేసి రిటైర్ అయి పింఛన్ పొందుతున్న వారు దేశ పౌరుల్లో అతి కొద్ది మంది మాత్రమే. ప్రయివేటు రంగంలో పింఛన్ వసతి లేదు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఇచ్చే పింఛను రూ. 5 వేలు మించదు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నాయి. ఆదాయ మార్గాలు లేని వృద్ధుల కోసం కేంద్రం ప్రత్యేకంగా కొన్నిపథకాలు ఏర్పాటు చేసి వాటిని తన నిర్వహణలోనే నడిపించాలి. వివిధ ఆధారాలతో ఆన్‌లైన్ దరఖాస్తు ద్వారా మంజూరు చేసి బ్యాంక్ ఖాతాలో వేయాలి. అవసరమైతే దీని కోసం ఒక సెస్‌ను విధించి అధికాదాయ వర్గాల నుంచి వసూలు చేయాలి. వృద్ధుల నిధికి విరాళాలు ఇచ్చే వారికి ఆదాయ పన్ను రాయితీని కల్పించాలి. వృద్ధులు వాడే మందులపై పన్ను తీసేయాలి. అడల్ట్ డైపర్లు ఉచితంగా సరఫరా చేయాలి. కదలలేని వృద్ధుల ఇళ్ళకి ఆహారం పంపిణీ చేయాలి. వికలాంగులకు ఇస్తున్నట్లు వృద్ధులకు కూడా చక్రాల కుర్చీలను అందజేయాలి. వృద్ధులకోసం విడిగా బస్సులు నడపాలి. ఇలా దేశంలోని వృద్ధుల అవసరాలు చాలానే ఉన్నాయి. అయితే జయా బచ్చన్ ప్రసంగంలో ఇవన్నీ లేవని ఆమె నోట వచ్చిన కొన్ని మాటలకు మరిన్ని జోడించి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని ఫ్యాక్ట్లీ అనే సామాజిక మాధ్యమాల నిజానిజాల నిర్ధారణ వేదిక అంటోంది. ఏదేమైనా ఆమె అన్నా అనుకున్నా ఇవి వాస్తవాలు. తమ సమస్యలపై ప్రభుత్వం చూపు పడాలని వృద్ధుల సంఘాలు ఆరాటపడుతున్నట్లున్నాయి. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో బిజెపి ప్రచారానికి వెళుతున్న ప్రధాని మోడీ లేదా ఇతర ప్రభుత్వ బాధ్యుల దృష్టికి వెళ్లాలని వారి ఆశిస్తూ ఉండవచ్చు. చాలా పాశ్చాత్య దేశాలు వృద్ధులందరికీ పెన్షన్, నివాస, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నాయి. చైనా ముందు జాగ్రత్తగా ప్రతి ఏటా కేర్ సెంటర్లను పెంచుతూ పోతోంది. వృద్ధుల హెల్త్ కేర్ ఇండెక్స్- 2023 లోని 90 దేశాల జాబితాలో మన దేశం 77 స్థానంలో ఉంది. మన కన్నా పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్ మంచి ర్యాంకుల్లో ఉన్నాయి. ఏదో రూపంలో ఎన్నికల వేళ దేశంలో వృద్ధుల పరిస్థితి, వారి అవసరాలు చర్చలోకి రావడం మాత్రం అవసరమే అనాలి.

# వారానికి డెబ్బయి గంటల పని !

తమ హిందూత్వ-బడా కార్పొరేట్ కూటమి ఎజెండాకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని మలచడం తమ పనిగా నారాయణమూర్తి వంటి వారు పెట్టుకున్నారు. సంపదను సృష్టించడంలో తమ శ్రమశక్తిని, తమ నైపుణ్యాలను, తమ శారీరక, మానసిక సామర్ధ్యాలను ధారపోసే కార్మికుల పట్ల పెట్టుబడిదారులకు ఏమాత్రమూ గౌరవం ఉండదని, ఒక పని రోజులో కార్మికుడి నుండి ఎంత శ్రమశక్తిని గరిష్టంగా పిండుకోవాలో దాని గురించి మాత్రమే పెట్టుబడిదారుడు పట్టించుకుంటాడని మార్క్స్ చెప్పాడు. ఆ క్రమంలో కార్మికుల ఆయువు తగ్గిపోయినా పెట్టుబడిదారుడికి ఏ ఖాతరూ లేదు. ఇన్ఫోసిస్ సంస్థ సహ-వ్యవస్థాపకుడు, ఐటి రంగ దిగ్గజం, శతకోటీశ్వరుడు అయిన నారాయణమూర్తి వారానికి 70 గంటలు పని చేయాలని ఇటీవల పిలుపిచ్చారు. దేశం అభివృద్ధి చెందాలంటే భారతీయ యువత పని సంస్కృతిలో పెద్ద మార్పు రావాలని అన్నారు. ఇలా ఎక్కువ గంటలపాటు పని చేయాలని చెప్పడం ఆ పెద్దమనిషికి ఇదే మొదటిసారి కాదు. 2020లో వారానికి 60 గంటల పని ఉండాలని ప్రకటించారు. ప్రపంచ స్థాయి పోటీలో నిలదొక్కుకోవాలంటే ఉద్యోగుల ఉత్పాదకతను పెంచాలని, అప్పుడే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందగలుగుతుందని, తనదైన ఒక నిర్ధారణకు నారాయణమూర్తి వచ్చారు. ఆ నిర్ధారణకు ఎటువంటి ప్రాతిపదికా లేదు. అతడి ఆలోచనలు మోడీ ప్రభుత్వపు భ్రష్టు పట్టిపోయిన దృక్పధాన్ని ప్రతిధ్వనిస్తున్నాయి. ''భారతదేశంలో శ్రామిక ఉత్పాదకత ప్రపంచం లోనే అతి తక్కువ స్థాయిలో ఉంది. కాబట్టి భారతీయులందరూ క్రమశిక్షణను అలవరచుకుని పనిలో ఉత్పాదకతను పెంచాలి'' అని నారాయణమూర్తి నొక్కి వక్కాణించారు. వెంటనే అతడి ప్రకటన మీడియాలో వైరల్ అయింది. ఆ వెంటనే భవిష్ అగర్వాల్ (ఓలా క్యాబ్స్ అధినేత), సజ్జన్ జిందాల్ (జిందాల్ స్టీల్ వర్క్స్ అనే బహుళజాతి పారిశ్రామిక గ్రూపు చైర్మన్) వంటి వారు ఆ ప్రకటనను స్వాగతిస్తూ తమ మద్దతు ప్రకటించారు. ప్రస్తుతం మన దేశంలో ఉనికిలో ఉన్న కార్మిక చట్టాల ప్రకారం మన కార్మికులు వారానికి 48 గంటలపాటు పని చేయాలి. వారంలో ఒకరోజు శలవు ఉంటుంది. తక్కిన దేశాల్లో ఉన్న నిబంధనలతో పోల్చితే మన కార్మికులు ఇప్పటికే అధిక పని భారం మోస్తున్నారన్న చేదు నిజం కానవస్తుంది. ఐఎల్‌వో 2023లో విడుదల చేసిన గణాంకాల ప్రకారం, భారతదేశంలో కార్మికులు వారానికి సగటున 47.7 గంటల పాటు పని చేస్తున్నారు. అదే అమెరికాలోనైతే సుమారు 36.4 గంటలు, దక్షిణ కొరియాలో 37.9 గంటలు, రష్యాలో 37.6 గంటలు, బ్రిటన్ లో 36 గంటలు, జర్మనీలో 37 గంటలు సగటున పని చేస్తున్నారు ప్రపంచం లోనే ఎక్కువ పని గంటలు అమలు అవుతున్న దేశాల్లో భారతదేశం ఐదవ స్థానంలో ఉందని ఐఎల్‌వో నివేదిక వెల్లడిస్తోంది. మనకన్నా ఎక్కువ పనిగంటలు అమలౌతున్న దేశాలు గాంబియా, మంగోలియా, మాల్దీవులు, కతార్. ఈ దేశాల్లో ఎక్కువమంది కార్మికులు భారతదేశం నుండి వలస పోయినవారే. అదే సమయంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతం మొత్తంలో అతి తక్కువ వేతనాలు పొందుతున్న వారు భారతీయ కార్మికులే. ఒక్క బంగ్లాదేశ్ లో మాత్రమే కనీసవేతనాలు మనకన్నా తక్కువ ఉన్నాయి. 2020-21కి సంబంధించి ప్రపంచ వేతనాల నివేదిక ఈ వాస్తవాలను తెలియజేసింది. ఆ యా దేశాల్లో అమలు జరిగిన పారిశ్రామికీ కరణ స్థాయి, దాని వేగం, అక్కడ ఉన్న సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాలను పరిగణన లోకి తీసుకోకుండా వేరు వేరు దేశాల కార్మికుల ఉత్పాదకతను పోల్చి చూడడం



శాస్త్రీయత అనిపించుకోదు. కాని, ఒక సగటు భారతీయ కార్మికుడు ఒక జపాన్ కార్మికుడికన్నా, లేదా ఒక జర్మనీ కార్మికుడికన్నా తక్కువ పని చేస్తాడని నారాయణమూర్తి చెప్తున్నదానికి ఏ ఆధారమూ లేదు. 1970లో భారతీయ కార్మికుడు సగటున ఏడాదికి 2077 గంటలు పని చేశాడు. అదే ఏడాదిలో జర్మన్ కార్మికుడి సగటు 1941 గంటలు ఉంటే జపాన్ కార్మికుడు 2137 గంటలు పని చేశాడు. అదే 2017 నాటికి భారతీయ కార్మికుడి ఏడాది సగటు 2117 గంటలు ఉంటే జపాన్ లో 1738 గంటలు, జర్మనీలో 1354 గంటలు ఉంది. జర్మన్ కార్మికుల కన్నా, జపాన్ కార్మికుల కన్నా మన కార్మికులు తక్కువ కష్టపడతారన్నది కేవలం దురభిప్రాయం మాత్రమే అని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మన ప్రభుత్వం 2019లో ప్రచురించిన నివేదిక ప్రకారం 15 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న భారతీయ పట్టణ కార్మికులు సగటున ఒక్కొక్కరు రోజుకు 521 నిముషాలు చొప్పున, వారానికి 60 గంటల 47 నిముషాల చొప్పున పని చేస్తున్నారు. ఐఎల్‌వో నిర్దేశించిన వారానికి 48 గంటల పరిమితిని దాటిపోయి మన కార్మికులు పని చేస్తున్నారు. పని దినం నిడివిని బాగా పెంచి మన పెట్టుబడిదారులు ఎంత దారుణంగా కార్మికుల శ్రమను కొల్లగొడుతున్నారో ఈ వివరాలు వెల్లడి చేస్తున్నాయి. ''ఆకలిగొన్న తోడేళ్ళ'' మాదిరిగా పెట్టుబడిదారులు కార్మికులనుండి అదనపు విలువను గుంజుతారని మార్క్స్ అన్నాడు. ఈ కొల్లగొట్టే క్రమంలో వాళ్ళకి నైతికంగా ఏ సంకోచమూ ఉండదు. అంతే గాక, కార్మికుల శారీరక శక్తికి ఉండే పరిమితులను సైతం పట్టించు కోకుండా పెట్టుబడిదారులు చాలా నిర్దయగా వ్యవహరిస్తున్నారు. మన కార్మికులు తమ ఉత్పాదక తను బాగా పెంచుకోవాలని, ప్రపంచంలోనే అతి తక్కువ ఉత్పాదకతతో మన కార్మికులు పని చేస్తున్నారని నారాయణమూర్తి అంటున్నది ప్రభుత్వం పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నదానికి పూర్తి భిన్నంగా ఉంది. 2000-2013 మధ్య ఆసియన్ ప్రొడక్టివిటీ ఆర్గనైజేషన్(ఎపిఓ)లో సభ్య దేశాలుగా ఉన్న 20 దేశాలలో శ్రామిక ఉత్పాదకతలో అత్యంత ఎక్కువగా పెరుగుదలను చైనా కార్మికులు నమోదు చేశారు. వారి ఉత్పాదకత 9.0 శాతం చొప్పున పెరిగింది. ఆ తర్వాత మంగోలియా లో 5.5 శాతం, ఇండియాలో 5.2 శాతం, లావోస్‌లో 4.6 శాతం, వియత్నాంలో 4.4 శాతం, కాంబోడియాలో 4.5 శాతం, శ్రీలంకలో 4.1 శాతం, ఇండోనేషియాలో 3.5 శాతం చొప్పున శ్రామిక ఉత్పాదకత పెరిగింది. అంటే ఇండియా ఎపివో దేశాలలో ఉత్పాదకత విషయంలో మూడో స్థానంలో ఉంది. ఇక వారానికి 70 గంటలపాటు పని చేస్తే దాని ప్రభావం వృత్తిపరంగా సామర్ధ్యాన్ని ఎంత దెబ్బ తీస్తుందో, కార్మికుల ఆరోగ్యంపై ఎటువంటి దుష్ప్రభావం పడుతుందో, పనికి, కుటుంబ జీవితానికి మధ్య ఉండవలసిన సమతూకం ఎంత దెబ్బ తింటుందో ఆ విషయాలేమీ మన కార్పొరేట్ మీడియా పట్టించుకోనేలేదు. నయా ఉదారవాద మేధావులతోబాటు చాలామంది ఉదారవాదులు సైతం నారాయణమూర్తికి వంత పాడుతున్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐఎల్‌వో ఆధ్వర్యంలో ఎన్విరాన్‌మెంట్ ఇంటర్నేషనల్ అనే సంస్థ తన అధ్యయనాన్ని ప్రచురించింది. దాని ప్రకారం పని గంటలను పొడిగించడం వలన 2000 -2016 సంవత్సరాల మధ్య గుండె పోటు, ఇతర గుండె సంబంధిత వ్యాధులబారిన పడ్డ కార్మికుల సంఖ్య 29 శాతం పెరిగింది. ఈ కాలంలో 7,45,000 మరణాలు పనిగంటల పొడిగింపు కారణంగా సంభవించాయి. 2016లో 3,98,000 మంది గుండెపోటు వలన, మరో 3,47,000 మంది గుండె సంబంధిత వ్యాధుల వలన మరణించారని, వారానికి కనీసం 55 గంటల మేరకు పని వేళలను పొడిగించిన కారణంగా ఈ మరణాలు సంభవించాయని ఆ నివేదిక తెలియజేసింది. పని గంటలను పొడిగించినందువలన వృత్తి సంబంధిత మరణాలు అదనంగా మరో మూడో వంతు మేరకు పెరుగుతాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

మరోవైపు ఎక్కువ గంటలపాటు పని చేసేవారి సంఖ్య ప్రపంచ జనాభాలో ఇప్పుడు 9 శాతం ఉంది. అంటే పని గంటల పెంపు కారణంగా రాబోయే కాలంలో మరణాలు ఇంకా పెరగనున్నాయి. ఉత్పత్తిని పెంచడం మీద, అదనపు విలువను కార్మికులనుండి కొల్లగొట్టడం మీద ప్రధానంగా పెట్టుబడిదారీ వర్గం దృష్టి పెడుతుందని, దాని ఫలితంగా సహజంగా పెంపొందవలసిన మానవ శ్రమ స్వభావం దెబ్బ తింటుందని, కార్మికుల శక్తి సామర్ధ్యాలు తొందరగా హరించుకుపోయి మానవ శ్రమశక్తే అంతరించిపోతుందని కార్ల్‌మార్క్స్ చెప్పినది ఎంత సత్యమో ప్రస్తుత అనుభవాలు రుజువు చేస్తున్నాయి.

అడ్డూ, ఆపూ లేకుండా పనిగంటలను ఇష్టం వచ్చినట్టు పెంచివేయడానికి మోడీ ప్రభుత్వం చట్టపరంగా ఉన్న అడ్డంకులన్నింటినీ తొలగించింది. బానిసత్వపు దశతో పోల్చదగ్గ పరిస్థితి ఇది. మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లలో పని గంటలమీద గరిష్ట పరిమితిని ఎక్కడా విధించలేదు. 8 గంటల పని దినం గురించిన ప్రస్తావన కూడా లేదు. ఆ యా ప్రభుత్వాల ఇష్టాలకు ఈ అంశాన్ని విడిచిపెట్టింది. ఐతే కార్మిక సంఘాలు పదే పదే అభ్యంతరాలను తెలియజేసిన అనంతరం చాలా అయిష్టంగా కొన్ని నిబంధనలను చేర్చింది. కాని వాటికి అనేక మినహాయింపులు చేయడానికి అవకాశాలు కూడా ఇచ్చింది.

ఫ్యాక్టరీ చట్టం ప్రకారం రోజులో పదిన్నర గంటల వ్యవధిలో ఎనిమిది గంటల పాటు పని చేయించుకునే అవకాశం యజమానులకు ఉంది. దానిని కాస్తా ఇప్పుడు 12 గంటలకు పెంచారు. ప్రతీ ఆదివారమూ శలవు ఉండాలనే నిబంధనను మోడీ ప్రభుత్వం తొలగించింది. వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన లేబర్ కోడ్ ఆ యా ప్రభుత్వాలు తమ కార్మికుల పని గంటలను ఎంతవరకైనా పొడిగించుకోవచ్చు నని అవకాశం ఇచ్చింది. మూడు నెలల కాలంలో 125 గంటలవరకూ ఓవర్‌టైమ్ చేయించుకోడానికి మినహాయింపు నిబంధనలు అవకాశం ఇస్తున్నాయి. ఆ తర్వాత చాలా రాష్ట్ర ప్రభుత్వాలు రోజుకు 12 గంటలవరకూ పని గంటలను పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చాయి. కార్మికులనుండి తీవ్రంగా ప్రతిఘటన వచ్చాక వెనక్కి తగ్గాయి. కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం ఇటువంటి ఆదేశాలు ఇచ్చాయి. ఐతే ఆ రాష్ట్రాలలో తీవ్ర వ్యతిరేకత ఎదురవడంతో మళ్ళీ వెనక్కి తగ్గాయి.

తమ హిందూత్వ-బడా కార్పొరేట్ కూటమి ఎజెండాకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని మలచడం తమ పనిగా నారాయణమూర్తి వంటి వారు పెట్టుకున్నారు. సంపదను సృష్టించడంలో తమ శ్రమశక్తిని, తమ నైపుణ్యాలను, తమ శారీరక, మానసిక సామర్ధ్యాలను ధారపోసే కార్మికుల పట్ల పెట్టుబడిదారులకు ఏమాత్రమూ గౌరవం ఉండదని, ఒక పని రోజులో కార్మికుడినుండి ఎంత శ్రమశక్తిని గరిష్టంగా పిండుకోవాలో దాని గురించి మాత్రమే పెట్టుబడిదారుడు పట్టించుకుంటాడని మార్క్స్ చెప్పాడు. ఆ క్రమంలో కార్మికుల ఆయువు తగ్గిపోయినా పెట్టుబడిదారుడికి ఏ ఖాతరూ లేదు.


పెట్టుబడికి, శ్రమకు నడుమ ప్రస్తుతం జరుగుతున్న సంఘర్షణ సారాంశం ఇదే.

# పాత పుస్తకాలు..

మొదటి నుండి ఆ తాతకు
పుస్తకాలు ఇష్టము !
చదవకుండ పుస్తకాలు
నిదురించుట కష్టము !!
షాపువాళ్ళు పుస్తకాల
స్టాకు వచ్చెనందురు !
తాత వెళ్ళి పుస్తకాలు
తప్పక కొనుచుందురు !!
పాత పుస్తకాలు వున్న
ప్రతి ఇంట్లో అందరు
అడ్డంగా వున్నాయని
అమ్మివేయుచుందురు !!
పాత పుస్తకాల లాగె
తాత గూడ కనబడు !
ఇంటిలోన అడ్డమనుచు
గెంటినాడు మనుమడు !!

తానుకొన్న పుస్తకాలె
తనకు వున్న ఆస్తని
పట్టుకెళ్ళె తాత
వదిలి పెట్టకుండ వాటిని !!
పాత పుస్తకాలె ఇపుడు
తాతకు ఆధారము !
అవి బజారులోన పరచి
అమ్మే వ్యాపారము !!
దారినేగు వారిలోన
దరికి వచ్చి కొందరు
నచ్చినట్టి పుస్తకాలు
పుచ్చుకెళ్ళుచుందురు !!
గ్రంధ కర్తలకు తమతమ
గ్రంధాలే దొరికిన !
సొంతబిడ్డ దొరికినంత
సంతసమగు మనసున !!

ఏ పుస్తకమెపుడెవరికి
ఏ అవసరమగునో!
పాత పుస్తకాలటంచు
పారవేయతగునో!!
విస్తరించ తెలివి పాత
పుస్తకాలె మూలము
పాత పుస్తకాల ఘనత
ప్రస్తుతించజాలము!!
పాత పుస్తకాల వలెనె
తాత అనుభవాలు
నిజ జీవన యాత్రలోన
నిత్యమవసరాలు !!
అక్షరాస్యులందరికీ
నిక్షిప్తపు నిధి ఇది !
నిక్షేపంగ ఎవరికీ
ఆక్షేపణ కాదిది !



'బాలబంధు' అలపర్తి వెంకట సుబ్బారావు

# అమెరికాలో కోవిడ్ కేసులు



న్యూయార్క్, నవంబర్ 15, :కొవిడ్' పేరు వినిపించకుండా.. గత కొంతకాలంగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రపంచ దేశాలకు షాక్! అమెరికాలో కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. కొత్తగా పుట్టుకొచ్చిన కరోనా వేరియంట్ హెచ్వీ.1 ఇందుకు కారణం. ఈ కొవిడ్ వేరియంట్ వ్యాప్తి ఆందోళకరంగా ఉందని తెలుస్తోంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. అక్టోబర్ 28 నుంచి ఇప్పటివరకు వెలుగు చూసిన కొవిడ్ కేసుల్లో హెచ్వీ.1 వేరియంట్ వాటా దాదాపు 25.2శాతంగా ఉంది. జులైలో వెలుగులోకి వచ్చిన కేసుల్లో దీని వాటా 0.5శాతంగా ఉండగా, ఇప్పుడు 12.5శాతానికి పెరిగింది. ఫలితంగా.. అమెరికాలో వేగంగా వ్యాపిస్తున్న వేరియంట్గా ఇది నిలిచింది."కొవిడ్ వైరస్లు మ్యూటేట్ అవుతూ ఉంటాయి. ఈ విషయం మనకి ఇప్పటికే అర్థమైంది. ఈ హెచ్వీ.1.. ఒమిక్రాన్ సబ్వేరియంట్స్ను పోలి ఉంటుంది," అని వెండర్బిల్ట్ వర్సిటీ మెడికల్ సెంటర్ ప్రొఫెసర్ డా. విలియం స్కాఫ్నర్ తెలిపారు. ఒమిక్రాన్కు మనవడిగా ఈ హెచ్వీ.1ని మనం పరిగణించవచ్చని అన్నారు.జలుబు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, దగ్గు, గొంతు నొప్పి, ఖండరాల నొప్పులు వంటివి ఈ హెచ్వీ.1 కొవిడ్ వేరియంట్ లక్షణాలుగా ఉన్నాయి.శీతాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో.. హెచ్వీ.1 వ్యాప్తి పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు తగ్గ చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలు, స్క్రీనింగ్ వంటి చర్యలను అమలు చేస్తున్నారు.హెచ్వీ.1 వేరియంట్ కన్నా ముందు.. అమెరికాలో మరో వేరియంట్ వేగంగా వ్యాపించేది. దాని పేరు ఈజీ.5. ఫిబ్రవరి 17న దీనిని 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్'గా పేర్కొంది డబ్ల్యూహెచ్ఓ (ప్రపంచ ఆరోగ్య సంస్థ). జులైలో వీయూఎం (వేరియంట్ అండర్ మానిటరింగ్)గా మార్చింది.హెచ్వీ.1తో పాటు అమెరికాలో ఈజీ.5, ఫోర్నాక్స్, ఎఫ్ఎల్.1.5.1, ఎక్స్బీబీ.1.16 వంటి కొవిడ్ వేరియంట్లు కూడా యాక్టివ్గా ఉన్నాయి. వీటన్నింటిలోకెల్లా.. ప్రస్తుతం హెచ్వీ.1 కాస్త ఆందోళనకర స్థితిలో ఉంది: ఈజీ.5 కొవిడ్ వేరియంట్పై అప్రమత్తంగా ఉండాలని ప్రపంచ దేశాలకు డబ్ల్యూహెచ్ఓ సూచించింది.

# పెళ్లి కూతుళ్ల కోసం యువరైతుల పాదయాత్ర

బెంగళూరు, నవంబర్ 15, :ర్ణాటకలోని రైతులు తమకు వధువుల కోసం మాండ్యలోని ఒక పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేయడానికి సిద్ధమవుతున్నారు. యువతులు , వారి కుటుంబాలు గ్రామీణ జీవితాన్ని స్వీకరించడానికి ఇష్టపడకపోవడమే ఈ యువ రైతులకు పెళ్లిళ్లు కాకపోవడానికి కారణంగా తేలింది. దీనికి వధువుల కొరతకు కారణమని వారు నమ్ముతున్నారు. ఈ అంశంపై అవగాహన కల్పించడంతోపాటు రైతుల ఆశయాలపై ఉన్న అపోహలను తొలగించేందుకు వారంతా సిద్ధమయ్యారు. అందుకే 'వధువు' కోసం పాదయాత్ర చేపట్టారు. ఈ పరిణామం సమాజంలోని ధోరణి.. వధువు సంక్షోభం యొక్క తీవ్రతను హైలైట్ చేస్తోంది.అఖిల కర్ణాటక బ్రహ్మచారిగల సంఘం ఆధ్వర్యంలో మాండ్యాకు చెందిన అవివాహిత పురుషులు ఆదిచుంచనగిరి మఠానికి డిసెంబర్లో పాదయాత్ర నిర్వహించడానికి సిద్ధమయ్యారు. రైతుగా పనిచేస్తున్న తమకు తగిన వధువులు కావాలనే ఆశతో వచ్చే నెలలో మాండ్యలోని ఒక పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేపట్టేందుకు కర్ణాటకలోని రైతులు పెద్ద సంఖ్యలో సిద్ధమవుతున్నారు.గ్రామాల్లో వ్యవసాయం చేసే యువకులకు పిల్లను ఇవ్వడానికి తల్లిదండ్రులు ముందుకు రావడం లేదు. యువతులు కూడా గ్రామాల్లో రైతులను చేసుకోవడానికి అస్సలు ఒప్పుకోవడం లేదు. మంచి ఉద్యోగం ఉంటేనే.. పట్టణాల్లో అయితేనే పెళ్లి చేసుకుంటామని అంటున్నారు. దీంతో యువ రైతులకు పెళ్లిళ్లు కావడం కానకష్టమైపోయింది. 30 ఏళ్లు వచ్చినా వారికి పెళ్లిళ్లు కాక ముదురు బెండకాయలు అయిపోతున్నారు."మేము కట్నం కోరడం లేదు. మేము కాబోయే వధువులను రాణుల వలె చూసుకుంటాం. అయితే ఏ కుటుంబం కూడా వారి కుమార్తెలను మాకు ఇవ్వడానికి ఇష్టపడడం లేదు. సమాజంలో ఈ సమస్యపై అవగాహన పెంచేందుకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నాం. డిసెంబరులో అఖిల కర్ణాటక బ్రహ్మచారిగల సంఘం ఆధ్వర్యంలో మండ్యకు చెందిన అవివాహితులు ఆదిచుంచనగిరి మఠానికి పాదయాత్ర చేపట్టనున్నారు. యాత్రకు అంగీకారం తెలిపిన ఆదిచుంచనగిరి దర్శి నిర్మలానందనాథ స్వామిని కలిశాం.. వధువు సంక్షోభంపై సమాజంలో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం' అని ఆ సంఘ వ్యవస్థాపకులు, యువ రైతు కె.ఎం.శివప్రసాద్ తెలిపారు.ఈ పాదయాత్రల ద్వారా తమకు తగిన జీవిత భాగస్వాములను కనుగొనడంలో ఎదురవుతున్న సవాళ్లను అందరిదృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారం సాగాలని రైతులు భావిస్తున్నారు. తమను పెళ్లి చేసుకునే వధువులను అత్యంత గౌరవంగా.. శ్రద్ధతో చూసుకునేందుకు కట్టుబడి ఉన్నామని, వారి ఉద్దేశాల గురించి ఏవైనా అపోహలు ఉంటే తొలగించడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పాదయాత్ర ద్వారా స్థానిక సమాజానికి.. మత, కుల పెద్దలకు సమస్య యొక్క తీవ్రతను తెలియజెప్పుతామన్నారు. ఈ వధువు సంక్షోభాన్ని పరిష్కరించడానికి సమిష్టి కృషి యొక్క అవసరాన్ని హైలైట్ చేయాలన్నదే తమ ఉద్దేశమని యువ రైతులు అంటున్నారు.

# ఏపీలో భారీగా విద్యుత్ డిమాండ్



గుంటూరు, నవంబర్ 15, : ఏపీలో వర్షాలు సరిగా లేవు. పైగా ఎండలు మండుతున్నాయి. వర్షాకాలంలో కూడా ఉక్కపోత తప్పలేదు రాష్ట్ర ప్రజలు. దీంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. వాతావరణ మార్పుల కారణంగా వచ్చిన విద్యుత్ డిమాండ్... గరిష్టంగా 13,028 మెగావాట్లకు చేరింది. ఈ సమస్యను అధిగమించేందుకు విద్యుత్ ఎక్స్ఛేంజీలు, ఓపెన్ యాక్సెస్ ద్వారా విద్యుత్ కొనుగోలు చేశాయి. దీంతో విద్యుత్ సరఫరాకు సమస్య లేకుండా చేశాయని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ డిమాండ్ను తీర్చేందుకు, ఆంధ్రప్రదేశ్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంధన డిమాండ్పై రాష్ట్ర ఇంధన శాఖ... ఏపీ ట్రాన్స్కో , ఏపీ జెన్కో, ఏపీ డిస్కమ్లతో ఇటీవల సమీక్షా సమావేశం నిర్వహించింది. వివిధ కారణాల వల్ల విద్యుత్ డిమాండ్ ఇటీవలి కాలంలో అనూహ్యంగా పెరిగిందని... ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏపీ ట్రాన్స్కో సీఎండీ కె.విజయానంద్ తెలిపారు.ఎల్ నినో ప్రభావం వల్ల 2023-24 సంవత్సరంలో నైరుతి రుతుపవనాల సీజన్లో తగిన వర్షపాతం లేకపోవడంతో ఇంధన డిమాండ్ పెరిగింది. ప్రధాన రిజర్వాయర్లకు ఇన్ఫ్లోలు లేవు. జూన్ నుంచి అక్టోబర్ వరకు రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా వేడిగాలులు వీస్తున్నాయి. ఈ క్లిష్ట సమయంలో కూడా... వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్ను అందించామని అన్నారు విజయానంద్. గతేడాది అక్టోబర్తో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్ వినియోగం 30.8 శాతం పెరిగిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్టీపీపీఅత్యుత్తమ థర్మల్ ప్లాంటుగా గుర్తింపు సాధించిందని జెన్కో ఎండీ చక్రధర్బాబు చెప్పారు. విజయవాడ వీటీపీఎస్లో కొత్తగా నిర్మించిన 800 మెగావాట్ల థర్మల్ యూనిట్ పనితీరును కూడా పరిశీలిస్తున్నామన్నారు. డిసెంబరులో సీవోడీ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.థర్మల్ ఉత్పత్తిని మెరుగుపరిచేందుకు, ఏపీ జెన్కో బొగ్గు నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తోందని, బొగ్గు నిరంతర సరఫరా కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ, రైల్వేలతో సమన్వయం చేస్తోందని చెప్పారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఏప్రిల్ నుండి అక్టోబర్ 2023 వరకు 14,948 ఓజ నుండి 17,102 ఓజకి మెరుగుపడిందన్నారు. 2022-23 సంవత్సరంలో 93 శాతం (12.40 మిలియన్ టన్నులు) నుండి 96.52 శాతానికి (14.74 మిలియన్ టన్నులు) బొగ్గు అనుసంధానం మెరుగుపడిందని చెప్పారు.

# మట్టికరుస్తున్న భారత శత్రువులు...

ఒకప్పుడు భారత వ్యతిరేకులు దేశాన్ని ఒక ఆట ఆడించేవారు. పాలకులు కూడా వారు చెప్పిన విధంగానే నడుచుకునేవారు. ఫలితంగా దేశంలో అల్లకల్లోలాలు జరిగేవి. శాంతి భద్రతలు కట్టు తప్పేవి. ఎవరో వస్తున్నారు. హఠాత్తుగా తుపాకీ ఎక్కుపెడుతున్నారు. గుళ్ళు ఒకసారిగా శరీరంలోకి దూసుకెళ్తున్నాయి. చూస్తుండగానే ఆ వ్యక్తి ఒక్కసారిగా కుప్పకూలిపోతున్నాడు. చుట్టూ ఉన్న జనం భయపడి పరుగులు తీస్తున్నారు. అక్కడ ఉన్న పోలీసులు కూడా ఆ ఘటనా స్థలం వద్దకి రావడానికి ఇష్టపడటం లేదు. సహజంగా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మీడియాలో వార్తలు రావడం పరిపాటి. కానీ అందులోనూ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత వార్త ప్రసారమవుతున్నది. ఇదంతా చదువుతుంటే జేమ్స్ బాండ్, స్పై సినిమాలు గుర్తుకొస్తున్నాయి కదూ. ఆ సినిమాలను తలదన్నే విధంగానే భారత దేశానికి శత్రువులుగా ఉన్న వారిని తుద ముట్టిస్తున్న తీరు ఒళ్ళు గగుర్పొడిచేలా చేస్తున్నది. ఒకప్పుడు భారత వ్యతిరేకులు దేశాన్ని ఒక ఆట ఆడించేవారు. పాలకులు కూడా వారు చెప్పిన విధంగానే నడుచుకునేవారు. ఫలితంగా దేశంలో అల్లకల్లోలాలు జరిగేవి. శాంతి భద్రతలు కట్టు తప్పేవి. అరాచక శక్తులు రాజ్యమేలేవి. కానీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశ రక్షణ వ్యవస్థ సమూలంగా మారిపోయింది. కీలక నిర్ణయాలు తీసుకోవడంలో దేశ ఆర్మీకి సంపూర్ణ స్వేచ్ఛ లభించింది. ఫలితంగానే శత్రువుల సొంత స్థలాల్లోకి వెళ్లి దాడులు చేసే స్థాయికి భారత ఆర్మీ ఎదిగింది. ఇందులో కొన్ని దురదృష్టకరమైన సంఘటనలు ఉన్నప్పటికీ.. భారత



సైనిక విభాగం సాధించిన విజయాలే ఎక్కువగా ఉన్నాయి. అయితే గతంలో డైరెక్ట్ ఎటాకింగ్ వ్యవస్థనే ఆర్మీ నమ్ముకునేది. ఇప్పుడు అందులోనూ సమూలంగా మార్పులు చేర్పులు చేసింది.ఎవరో గుర్తు తెలియని వ్యక్తి రావడం.. ఆకస్మాత్తుగా కాల్పులు జరపడం.. టార్గెట్ వ్యక్తి కన్నుమూయడం వంటి ఘటనలు ఈమధ్య చకచకా జరిగిపోతున్నాయి. ప్రస్తుతం భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తులు ఒక్కొక్కరుగా ఇదే తీరుగా అంతర్ధానమవుతున్నారు. ఇటీవల పాకిస్తాన్ దేశంలో జైషే మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థకు చెందిన మౌలానా రహీం ఉల్లా అనే ఉగ్రవాది ఖరాచీలో హతమయ్యాడు. అతడిని కొంతమంది దుండగులు కాల్చి హతమార్చారు. రహీం ఒక సమావేశానికి వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. కాగా ఇలా ఉగ్రవాదులు హఠాత్తుగా హతమవడం ఇదే తొలిసారి కాదు.. ఇటీవల లష్కరే తోయిబాకు చెందిన అక్రమ్ ఖాన్, పటాన్ కోట్ దాడుల సూత్రధారి లతీఫ్, ఖ్వాజా షహీద్, రియాజ్ అహ్మద్ వంటి ముష్కరులు కూడా ఇలానే అనుమానాస్పద స్థితిలో ప్రత్యర్థుల చేతిలో కన్నుమూశారు.. కరాచీలో భారత వ్యతిరేక ఉగ్రవాది, జైషే మహ్మద్ ఉగ్రసంస్థకు చెందిన మౌలానా రహీం ఉల్లా తారిఖ్ని గుర్తు తెలియని వ్యక్తులు చంపేశారు. ఇతను ఇండియా మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్కి అత్యంత సన్నిహితుడు. సోమవారం కరాచీలోని ఓరంగిలో శవమై కనిపించాడు. తారీఖ్ని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు హతమార్చారు. ఇతడిని "మౌజిమ్" అని కూడా పిలుస్తారు. దీన్ని టార్గెటెడ్ కిల్లింగ్గా అక్కడి పోలీస్ అధికారులు వెల్లడించారు. ఫోరెన్సిక్ అధికారులు హతుడికి సంబంధించి మొబైల్ ఫోన్లు, ఇతర విలువైన వస్తువుల్ని స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు స్వర్గధామం అని అందరికి తెలుసు. అయితే ఇప్పుడు మాత్రం పరిస్థితి అలా లేదు. తాజాగా తారిక్ మరణంతో ఈ ఏడాదిలో అక్కడ 19 మంది ఉగ్రవాదులను ఇలాగే హత్య చేశారు. వీరందరికీ కూడా భారత దేశంలో జరిగిన వివిధ దాడుల్లో ప్రమేయం ఉంది. గత వారం ప్రారంభంలో, జమ్మూలోని సుంజువాన్ ఆర్మీ క్యాంప్పై 2018 దాడికి సూత్రధారి అని నమ్ముతున్న ఖ్వాజా షాహిద్ అనే ఉగ్రవాదిని పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో కిడ్నాప్ చేసి, తల నరికి చంపేశారు. అక్టోబరులో, మసూద్ అజార్ యొక్క విశ్వసనీయ సభ్యుడిగా కూడా పరిగణించబడే దౌద్ మాలిక్, వజీరిస్థాన్లో పట్టపగలు హత్య చేయబడ్డాడు.వీరే కాకుండా జమాతే ఉద్ దావా, లష్కర్ ఉగ్రవాది హాఫీస్ సయీద్ అత్యంత సన్నిహితుడు మాలిక్, ముఫ్తీ ఖైజర్ ఫరూఖ్ని కూడా గత నెలలో ఇలాగే హత్యలు చేశారు. అయితే చాలా సందర్భాల్లో అక్కడి అధికారులు మాత్రం ఈ హత్యల్లో శత్రుదేశ గూఢచార సంస్థ ప్రమేయం ఉందని చెబుతూ.. పరోక్షంగా భారత్, రా గురించి వ్యాఖ్యానిస్తున్నారు.

























# గ్రామీణ ప్రాంతంలో విస్తృత పోస్టల్ సర్వీసులు: సూపర్డెంట్ రాహుల్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 15 :విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో గ్రామీణ ప్రాంతాలలో పోస్టల్ డిపార్ట్మెంట్ సేవలు విస్తృతంగా వ్యాపింప చేయడానికి మన ఊరిలో మన పోస్ట్ ఆఫీస్ అందుబాటులో ఉంటుందని సీనియర్ సూపర్డెంట్ అధికారి ఆ రాహుల్ పేర్కొన్నారుమండలంలో ఆనందపురం తపాలా కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇండియన్ పోస్ట్ ఆఫీస్ స్కీములు ప్రతి ఊరిలో విస్తృతంగా సేవలు అందిస్తామని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2018 సంవత్సరం నుంచి పోస్ట్ ఆఫీస్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభించడం జరిగిందని ఏటీఎం నెట్ బ్యాంకింగ్ మొబైల్ బ్యాంకింగ్ అనేక సర్వీసులు అందుబాటులో ఉ ంటాయన్నారు. రూరల్ లో ఉండే వారికి ఆర్థిక సంబంధమైన లావాదేవీలు, మంచి పాలసీ ,పోస్ట్ ఆఫీస్ ద్వారా ఆధార్ సర్వీస్ మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉ ంటుందన్నారు.ప్రమాద బీమా పాలసీ 39 రూపాయలకు సంవత్సర కాలానికి భీమా దారుడికి 10 లక్షలు వరకు భీమా వర్తిస్తుందని, 2016 సంవత్సరంలో బ్యాంకింగ్ సర్వీసులను ప్రధానమంత్రి మోడీ అందరికీ తెలిసే విధంగా పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రారంభించారని, తపాలలో అనేక రకాల పాలసీలు అందుబాటులో ఉ ంటాయన్నారు అందరూ ఉ పయోగించు కోవాలని ప్రమాద బీమా పాలసీ ప్రారంభించి నేటికీ సంవత్సరం కాలం పూర్తయిందని అలాగే హౌసింగ్ పర్సనల్ లోన్స్ , వ్యవసాయానికి సంబంధించి పరికరాలు పాలసీలు విశాఖపట్నం డివిజన్లో 60 నుండి 70 వరకు బ్రాంచ్ లు ఉన్నాయని, 1850 సంవత్సరం నుండి బ్రిటిష్ కాలం నుంచి పోస్ట్ ఆఫీస్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు సొంట్యాం లో ఉన్నా ఆఫీస్ను సబ్ పోస్ట్ ఆఫీస్ గా మార్చి అనేక రకమైన సర్వీసులు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. కరపత్రాలతో భారీ స్థాయిలో ముద్రించి అందరికీ తెలిసే విధంగా పోస్ట్ ఆఫీస్ సేవలను పూర్తిగా తెలియువరుస్తామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ సూపరిండెంట్ పోస్ట్ ఆఫీస్ విశాఖపట్నం ఆర్ రాహుల్ ఐ పిఒ ఎస్, ఇన్స్పెక్టర్ పోస్ట్ వెస్ట్ సబ్ డివిజన్ ఎం సత్యనారాయణ, ఐపిపి మేనేజర్ శ్రీదేవి,ఆనందపురం పోస్ట్మాస్టర్ ఎం ఎస్ హెచ్ కృష్ణ, సర్పంచ్ చందక లక్ష్మి, కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, సచివాల కన్వీనర్ సినగం రామారావు, చందక నూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జేఏసీ జిల్లా మహిళా విభాగం సమావేశం



భీమవరం, నవంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి) :ఏపి జేఏసి అమరావతి పశ్చిమగోదావరి జిల్లా మహిళా విభాగం ఆవిర్భావ సమావేశం గురువారం పట్టణంలోని ఆర్యవైశ్య యువజన సంఘం ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా మహిళా విభాగం కమిటీ ఎన్నిక నిర్వహించారు. జిల్లా మహిళా విభాగం చైర్ పర్సనుగా వై. నాగమణి, ప్రధాన కార్యదర్శిగా శ్యామలదేవిలను, వివిధ విభాగాలకు చెందిన మరో 10 కమిటీ సభ్యులను ఎంపికచేసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు. పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ శివశంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఏపిజేఏసి అమరావతి నాయకులు టి.వి.ఫణి పేర్రాజు, రాష్ట్ర మహిళా విభాగ చైర్ పర్సన్ పారే లక్ష్మి, కోశాధికారి జి. పావని, కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరి, జి అనూష, జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్, వివిధ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు

**బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్న - గుడివాడ డిఎస్పి శ్రీకాంత్**




గుడివాడ ప్రజాపాలన,ప్రతినిధి.టు టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాలను అరికడదాం అనే అంశంపై గుడివాడ 13వ వార్డు సచివాలయ ప్రాంగణంలో టూ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డీఎస్పీ పి శ్రీకాంత్, సంబంధిత శాఖల ఉద్యోగులు, ప్రతినిధులు మరియు బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలివివాహాల వల్ల కలిగే అనర్థాలను డి.ఎస్.పి శ్రీకాంత్ వివరించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉ ండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు చైతన్యవంతులై బాల్య వివాహలను నిర్మూలించాలని డిఎస్పి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. బాల్య వివాహాల వల్ల కలిగే భవిష్యత్తులో తలెత్తే సమస్యలపై ఐసిడిఎస్ అధికారులు తెలియచేశారు.అవగాహన సదస్సులో టూ టౌన్ సి.ఐ తులసీదర్ , గుడివాడ అర్,ఐ నాగబాబు, ఆశ, అంగన్వాడి తదితర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్థానిక పెద్దలు మామిళ్ళ ఎలీషా, సురేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



భీమవరం, నవంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని 7 వ వార్డ్ బి.వి.రాజు కాలనీ గాంధీనగర్లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి, జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతా రామలక్ష్మి మాట్లాడుతూ రానున్న చంద్రబాబు ప్రభుత్వ పాలనలో పేద, మధ్యతరగతి మహిళలందరూ ఆర్టీసీ బస్సులలో జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణం చేయవచ్చునని ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నామని తెలిపారు. మహిళల సంక్షేమానికి, అభ్యున్నతికి మహాశక్తి పథకాల ద్వారా చంద్రబాబు విశేష కృషి చేయనున్నారని రానున్న ఎన్నికలలో ప్రతి మహిళ తెదేపా, జనసేన అభ్యర్థులకు ఓటువేసి గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి కార్యదర్శి గూడూరి సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్ పాల శ్రీరామదాసు, యూనిట్ ఇన్చార్జి చల్లబోయిన సుబ్బారావు, మిర్తిపాటి గున్నేశ్వరరావు, బూత్ ఇన్చార్జులు వాసర్ల ప్రభాకర్, కనకదుర్గ, పార్టీ నాయకులు మద్దుల రాము, నేదునూరి గంగాధర్ తిలక్, వేమవరపు శ్రీనివాస్, దొంగ వెంకటేశ్వరరావు, పెనుమత్స సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా" సూపర్ స్టార్ కృష్ణ" ప్రథమ వర్ధంతి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి.,) సూపర్ స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతిని ఘన ఘనంగా నిర్వహించిన టౌన్ బై సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఫరూక్ బాబు. నరసరావుపేట పట్టణంలో బుధవారం స్థానిక భువన చంద్రా టౌన్ హాల్ లోని గుర్రం జాషువా కళా వేదిక ఆవరణ లో టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు %వీణ%.ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో దివంగత నటుడు సూపర్ స్టార్ హీరో కృష్ణ ప్రథమ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా మాజీ మంత్రి .కాసు వెంకటకృష్ణారెడ్డి కపలవాయి విజయకుమార్,లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వర్ రేడ్డి , మాజీ వైస్ చైర్ పర్సన్ కపలవాయి శివప్రసాద్ తదితరులు పాల్గొని చిత్ర పరిశ్రమ కు ఆయన చేసిన సేవలను కొనియాడారు.పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ మన పట్టణం లో సూపర్ స్టార్ కృష్ణ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కాసు కృష్ణారెడ్డి దృష్టికి తి సుకొని వెళ్లగా ఎమ్మెల్యే తో మాట్లాడి తప్పకుండా ఆయన జన్మదినమైనా మే 31 లోపు ఏర్పాటు చేద్దామని తెలియజేశారు. ఆ తరువాత అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదానంకార్యక్రమంనిర్వహించారు.ఈసందర్భంగా హీరో కృష్ణ మహేష్ బాబు అభిమానులు సేవా కార్యక్రమాలు చేయటం ద్వారా సంఘంలోమంచి గుర్తింపు పొందాలనిసూచించారు.నిర్వహించిన కార్యక్రమంలో అభిమానులు కొటయ్యమేస్త్రీ,పి.వెంకటరావు, ఎస్.కె.సలాం,బి.కొండలరావు,దేశిరెడ్డిమాల్లారెడ్డి,ఎమ్.సుబ్రమణ్యం,షేక్. కరీముల్లా 157,పద్మాలయ వేణు,షేక్.నబిబాజి,షేక్.మస్తాన్ షరీఫ్, సత్యం,కె.థామస్,కె. శేషు కుమార్,మెడికల్ రఫీ,%వీఎ% . అజీమ్,షంషీర్ ఆలీ, %శూ%. తిరుపతయ్య%ఖ%.సుబ్బారావు. %ణ%.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు: జేసీ బి.లావణ్య వేణి

**ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఎమ్మెల్యే ప్రతాప్ తో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జేసీ**



నూజివీడు, నవంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 17వ తేదీన నూజివీడులో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలనీ జేసీ బి.లావణ్య వేణి అధికారులను ఆదేశించారు. నూజివీడులో బుధవారం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు లతో కలిసి జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్, సభాస్థలి వద్ద, వేదిక, ప్రజల కోసం చేసిన ఏర్పాట్లను జేసీ పరిశీలించారు. సభాస్థలి వద్ద అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనకు సంబందించి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ, ఎమ్మెల్యే లతో కలిసి జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 17వ తేదీ ఉదయం 10. 25 ని.లకు హెలికాప్టర్ లో నూజివీడు చేరుకుంటారని, హెలిపాడ్ నుండి సభాస్థలికి కారులో రోడ్డు మార్గాన చేరుకుంటారన్నారు. అసైన్మెంట్ ల్యాండ్ పట్టాలను లబ్దిదారులకు అందించి అనంతరం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం మధ్యాహ్నం 1. 55 ని.లకు నూజివీడు నుండి హెలికాప్టర్ లో తాడేపల్లి బయలుదేరి వెళ్తారన్నారు. బహిరంగ సభకు ప్రజలు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి తొక్కిసలాట జరగకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు, వి.ఐ.పి, ప్రజల వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ నూజివీడు పట్టణంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ప్రజలు రోడ్లపైకి వేచి అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, నూజివీడు పట్టణంలోని ముఖ్యమైన కూడలి ప్రాంతాలలో మరింత భద్రతా ఏర్పాట్లు చేయాలనీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఆర్డీఓ ఎన్ ఎస్ కె.ఖాజావలి, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కౌన్సిలర్ శీలం రాము, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## నాలుగేళ్లుగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నియోజకవర్గాన్ని దోచుకున్నారు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ నవంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి గత నాలుగేళ్లుగా నందిగామ నియోజకవర్గం అన్ని రకాలు గా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లు దోచుకున్నారని మాజీ ఎ మ్మెల్యే తంగిరాల సౌమ్య తన కార్యాలయంలో మా ట్లాడుతూ తెలిపారుకాదేది కవితకు అనర్హం అన్న చం దంగా కాదేది వీరి దోపిడీకి అనర్హం కొండలు,గుట్టలు ,చెట్లు, చేమలు ,వాగులు,వంకలు,వైన్,ఇసుక, గంజా యి ఆఖరికి బియ్యాన్ని, రైతుబజార్ కూరగాయలను సైతం వదల కుండా నందిగామను అందినకాడికి దోచే శారన్నారుసాక్షాత్తు ఉమా నేను అక్రమ ఇసుకను మొండితోక సోదరులు దోచేస్తున్న విధానాన్ని ప్రజల కు తెలియజేయడానికి వెళ్తుంటే మీ పోలీసు యం త్రాంగాన్ని అడ్డుపెట్టుకొని మీరు చేసిన అరాచకాలు ప్రజలంతా చూశారని మీరు గ్రహించాలన్నారుపదేప దే ఎక్కడైతే ప్రమాదాలు జరుగుతున్నాయో అక్కడ కనీసం హెచ్చరిక బోర్డులు అయినా ఏర్పాటు చేయలే దన్నారుప్రజలు మీకు ఓట్లు వేసింది వ్యక్తిగత జీవితం గురించి చర్చించుకోవడానికి కాదని గ్రహించాలన్నారు. ప్రజా ప్రతినిధులు ఈ విధంగా ఎత్తుగడలుతో కాదు సమస్యలు పరిష్కరించాల్సింది. ప్రజల నుండి వచ్చి న సమస్యలను స్వీకరించి వాటిని తగిన రీతిలో పరి ష్కరించే ఆలోచన చేయండని హితవు పలికారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు

## రాబోయే ఎన్నికలలో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: మాజీ ఎమ్మెల్యే రావి

గుడివాడ : ప్రతి నాయకుడు, కార్యకర్త రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలనీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పిలుపు



నిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బాబు షురిటీ భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం 8వ వార్డులోని 74,75 బూత్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఏ విధంగా ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇస్తుందో తెలియజేయలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, క్లస్టర్ ఇన్చార్జి ముళ్ళపూడి రమేష్చౌదరి, బూత్ ఇంఛార్జిలు అర్పేపల్లి పాండు, శేషుబాబు, యర్రంశెట్టి చంద్రమౌళి, వార్డు నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

## సహకారం మన భారతీయ సంస్కృతి :సహకార విభాగ అధికారిణి విజయలక్ష్మి



గుడివాడ : సహకార భావన మన భారతీయ సంస్కృతి, సంప్రదాయలని జీవన విధానంలో తరతరాలుగా యిమిడి ఉన్ననది సహకారం ఒక ఉత్కృష్టమైన నాధమని గుడివాడ సహకర విభాగ అధికారిణి, డి.విజయలక్ష్మి అన్నారు. బుధవారం ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) అధ్వర్యంలో 70వ అంతర్జాతీయ సహకార వారోత్సవాలను ఘనంగా ప్రారంభింఆచరు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్లో ఏర్పాటు చేసిన సహకర వారోత్సవాల జెండాను సహకర విభాగా అధికారిణి, రాష్ట్ర సహకర యూనియన్ విద్యాధికారి కె.భోజరంగరాజులు అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగంగా గ్రామీణ వికాసమునకు సహకార సంఘముల ద్వారా సంఘటితవృద్ధి సుపరిపాలన గురించి వివరించారు. బ్యాంకు ప్రగతిని వివరించారు. సహకార ఉద్యమ ఆవిర్భావం గురించి, సహకార వారోత్సవ ప్రాముఖ్యత గురించి, సహకార పతాకంలోని రంగుల విశిష్టత గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు సానా భోగేశ్వరరావు, దారం నరసింహరావు, ఆర్.సుబ్రహ్మణ్యేశరరావు, శంభంగి రంగారావు, అబ్దుల్ రహీం. కె.రవికుమార్, బ్యాంకు సిఇవో టి.ఎస్.ఎస్.ఆర్ చౌదరి, అసిస్టెంట్ రిజస్ట్రార్ హరనాధబాబు, సహకారశాఖ, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రగతి పథం ర్యాలీని జయప్రదం చేయండి: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట నవంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి:ఈ నెల 18వ తేదీన రాష్ట్ర ఐటి విభాగం ఆధ్వర్యంలో వి జయవాడలో జరగబోయే జగనన్న ప్రగతి పదం ర్యా లీని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వవిప్ ఉద యభాను అన్నారుబుధవారం విజయవాడలోని ఉ దయభాను కార్యాలయం నందు రాష్ట్ర ఐటి విభాగం ఆధ్వర్యంలో జగనన్న ప్రగతి పథం ర్యాలీకి సంబం ధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారుఈ సంద ర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనలో జరగని సంక్షేమాన్ని అభివృద్ధిని నేడు జగ నన్న పాలనలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధిని వివరించడమే లక్ష్యంగా జగనన్న ప్రగతి పథం ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

## బాలల దినోత్సవం జరుపుకున్న APMDC మోడల్ స్కూల్

రైల్వే కోడూరు :ప్రజాపాలన ప్రతినిధి:అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట పాఠశాల నందు ,బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏ పీ ఎం డి సీ పబ్లిక్ స్కూల్లో జరిగిన ఆటల పోటీలు మరియు వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పండిట్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హెడ్మాస్టర్ రేవతి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది.

# బీసీ సదస్సును జయప్రదం చేయండి



భీమవరం, నవంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి) : ఈనెల 17వ తేదీన తణుకు పట్టణంలోని కమ్మ కమ్యూనిటీ హాలులో నిర్వహించనున్న పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ బీసీ సదస్సును అన్ని రాజకీయ పార్టీల బీసీ సోదరులు జయప్రదం చేయాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక చంద్రిక మినీ ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు జగన్ ప్రతిపక్ష నేతగా బీసీలకు అనేక హామీలు, వాగ్దానాలను ప్రకటించి అధికారం లోకి వచ్చిన తరువాత ఆ వాగ్దానాలను, హామీలను విస్మరించారని విమర్శించారు. ఉమ్మడి జిల్లా జనసేన కార్యదర్శి, భీమవరం పట్టణ అధ్యక్షుడు చేనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీలకు కులాలు వారీగా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తానన్న ముఖ్యమంత్రి జగన్ తాను ఇచ్చిన మాటను తప్పి బీసీలకు కేవలం పదవులు ఇచ్చి కుర్చీలు ఇవ్వలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. తెదేపా డ్వాక్రా, అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు ఆదరణ పథకం ద్వారా వృత్తి పరికరాలను, పనిముట్లను అందించి వారి సంక్షేమ అభివృద్ధికి సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేశారని వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో బీసీల సంక్షేమం అభివృద్ధిని మరిచి పోయినందున భవిష్యత్తు కార్యచరణ పట్ల తణుకులో బీసీల సదస్సును నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో భీమవరం మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేపు వెంకన్న కౌరు పృథ్వీశంకర్, మండల జనసేన ఇన్చార్జి మోకా శ్రీనివాస్, జనసేన నాయకులు నాగిడి ఏడుకొండలు, కట్టా నాగేశ్వరరావు, తెదేపా నాయకులు పామర్తి వెంకట రామయ్య, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, కొండ్రు శ్రీనివాస్, చెల్లబోయిన గోవింద్, బొక్క సూరిబాబు, జంపన ధనరాజ్, పడమట సోమేశ్వరరావు, పంతం సతీష్, మల్లు వలస రాము, లంకి చిన్ని, దొంగ వెంకటేశ్వరరావు, బొక్క శ్రీనివాస్, నేదునూరి గంగాధర్, విజ్జురోతు రాఘవులు, యలమంచిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయాన్ని సందర్శించిన పల్నాడు జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబెర్స్.



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి.): చిలకలూరిపేట మండలంలోని కొత్త రాజాపేట లో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాన్ని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పల్లెపోగు రవిరాజు, కోట సుబ్బు మాదిగ సందర్శించడం జరిగింది. ఈ మధ్యకాలంలో విద్యాలయంలో వసతులలేమి మీద విద్యార్థులు ధర్నా చేసిన మీదట వారి యొక్క సమస్యల గురించి తెలుసుకొని, తదుపరి ఉపాధ్యాయుల తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కారానికి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కొన్ని సమస్యలు తెలుపుగా వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు దావులూరి రవి మాదిగ , ఎంఆర్పిఎస్ చిలకలూరిపేట మండల అధ్యక్షులు గోళ్లమూడి రాజశేఖర్ మాదిగ ,నరసరావుపేట ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ప్రత్తిపాటి మరియాదాసు మాదిగ ఎంఐఎం పార్టీ పల్నాడు జిల్లా నాయకులు నకరకంటి నాగూర్, బొంత పృథ్వీరాజ్ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేవిఆర్ కళాశాల విశ్రాంత ఉపాధ్యాయులు సూర్యదేవర సుబ్బారావు మృతి.. పలువురు సంతాపం

నందిగామ నవంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి సుదీర్ఘ కాలంగా నందిగామ కె.వి.ఆర్ కళాశాలలో అధ్యాపకు లుగా పనిచేసిన సూర్యదేవర సుబ్బారావు బుధవా రం ఉదయం యాక్సిడెంట్ వల్ల చనిపోవడం జరిగింది ఆయన మృతికి విశ్రాంత ఉపాధ్యాయులు పిల్లి జయ రాజు పెసరమల్లి శేఖర్ రావు విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఆ ఫీసర్ మన్యం యేసుదాసు తదితరుల సంతాపం తె లియజేశారు.

## "పల్లెకు పోదాం" కార్యక్రమం



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి : పురపాలక సంఘ పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "పల్లెకు పోదాం" కార్యక్రమము 7వ సచివాలయం నందు ది.16.11.2023వ తేదీ మధ్యాహ్నం 03.00 గం.ల నుండి సాయంత్రం 04.00 గం.ల వరకు నిర్వహించబడును. కావున సదరు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ , శాసన సభ్యులు డా.మొండితోక జగన్మోహన్ రావు మరియు చైర్ పర్సన్ మండవ వరలక్ష్మి , వైస్ చైర్ పర్సన్స్, కౌన్సిల్ సభ్యులు మరియు కో-ఆప్షన్ మెంబర్ల వారు అందరునూ ఈ కార్యక్రమము నందు పాల్గొనవలసినదిగా కోరడమైనది. కావున సదరు కార్యక్రమమునకు ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా వారు అందరు తప్పక హాజరు కావలిసినదిగా కోరడమైనది.

## బీటెక్ రవి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం: బద్వేల్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రశన్న



కడప జిల్లా పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: పులివెందుల టిడిపి నాయకుడు బిటెక్ రవిని అక్రమంగా అరెస్ట చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బద్వేల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న పేర్కొన్నారు పోరుమామిళ్లలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఎదురుగాలి వస్తుందని భయంతో బిటెక్ని అక్రమంగా అరెస్టు చేయించారన్నారు టిడిపి జిల్లా కార్యదర్శి తిరుమల శెట్టి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఓట్లు వేసిన ప్రజలను కలుసుకోవాలన్న భయపడుతున్నారని విధంగా ఎన్నికల్లో ఓటమి తప్పదని భావించి సొంత నియోజకవర్గంలో కూడా భయముతో టిడిపి నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆయన తీవ్రంగా ఖండించామన్నారు వచ్చే ఎన్నికల్లో టిడిపి రాష్ట్రంలో అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు బొజ్జ చిన్న దాశరపల్లి పౌల్ కమలాపురం ప్రభాకర్ కడప జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి దానం రాజగోపాల్ పాల్గొన్నారు.

## ఆరోగ్యవిద్యపై మదర్ తెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల బాలికలకు అవగాహన కార్యక్రమం....




కలసపాడు ప్రజాపాలన ప్రతినిధి: కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలికలకు ఎఫ్సీఎన్ ఫౌండేషన్ స్థాపకులైన డాక్టర్ గీత , టామ్ ల సౌజన్యంతో, మదర్ తెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య విద్య పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి, మరియు చిత్తా ప్రజల రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో ఎనిమిదవ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు ఆరోగ్య విద్యా విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదర్ తెరెసా ఫౌండేషన్, చిత్త మేరీ ప్రజ్వల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలికలకు 12 సంవత్సరాల నుండి శరీరంలో వివిధ రకాలైన మార్పులు చెందుతూ ఉంటాయని, అన్నారు. ఆ మార్పుకు అనుగుణంగా మనము తినే ఆహార పదార్థాలు, చేసే వ్యాయామం, సక్రమంగా ఉన్నట్లయితే, బాల బాలికలు అనారోగ్యాలకు గురికాదని ఆమె తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో బాల్యవివాహాలు కూడా చేసుకుంటున్నారని, అలా చేయటం వల్ల రాబోయే కాలంలో తల్లికి రక్తహీనత కలిగే అవకాశం ఎంతైనా ఉందని అన్నారు. ఇలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా బాల బాలికలు వివాహ వయస్సు 21 సంవత్సరములు వచ్చిన తర్వాత వివాహము చేసుకోవడం మంచిదని ఆమె తెలిపారు. అనంతరం మహిళలకు వచ్చే అనారోగ్య పరిస్థితులను గురించి విద్యార్థులకు వివరించారు. . అనంతరం బాలికలకు ఆరోగ్య విద్య పుస్తకాలను అందించారు

## జగనన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచే గొప్ప నాయకుడు అంటున్న అవంతి






భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 15 : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు గంభీరం పంచాయతీ లో రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం వైస్ యంపిపి బొట్టా ధనలక్ష్మి రామకృష్ణ ఆద్వర్యంలో ఘనంగా సాదర స్వాగతం తో విజయవంతంగా నిర్వహించారు కార్యక్రమం లో బాగంగా అవంతి చేతులు మీదుగా వైసిపి పార్టీ జెండా ను ఆవిష్కరించిలి అవంతి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు అందించలేని విదంగా ఈ నాలుగున్నర ఏళ్ళలో అర్హులైన నిరుపేదలు అందరికి డీబీటి నాన్ డీబీటి ద్వారా 4.69 లక్షల కోట్లు రూ అందేలా చేసిన నాయకుడు జగనన్న అని,మహిళా సార్థకత తో పాటు పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడం మొదలుకొని రైతన్న రాజ్యం తీసుకురావడం అలాగే పేదలకు ఉచిత వైద్య విధానంలో దేశంలో ఏ నాయకుడు అందుకోలేని వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టి మానవ వనరులు బ్రైం,ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం పై సుదీర్ఘ దూర దృష్టి కలిగి రాజకీయ పాలనా యంత్రాంగం నూతన ఒరవడులు సృష్టి కర్త యై రాష్ట్ర ప్రజలు మనసుల్లో నిలిచిపోయాడు అని ,ఆయన వెంటే ప్రజలు ఉన్నారని ఈ విషయాన్ని రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం ద్వారా వాడ వాడలా ప్రతీ గడపకు చేరేలా ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన పాలనను చేరేలా నాయకులు కార్యకర్తలు భాద్యత తో పని చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపు కు మీ వంతు చిత్త శుద్ధి తో పని చేయాలని పిలుపునిస్తూఅనంతరం జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే విషయాన్ని వివరణ పూర్వకంగా తెలిపే బుక్ లెట్ ను మహిళలకు అవంతి చేతులు మీదుగా అందించగాఈ కార్యక్రమంలో ఆనందపురం మండలం వైసిపి పార్టీ శ్రేణులు సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు - కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటితూరు పాఠశాల విద్యార్థులకు హిందీ సర్టిఫికెట్స్ ప్రధానం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 15 :తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దక్షిణ భారత్ హిందీ ప్రచార సభ ద్వారా నిర్వహించే ప్రాథమిక నుండి ప్రవీణ వరకు సెప్టెంబర్ లో జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు తాటితూరు పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు మురళీధర్, మరియు ఉపాధ్యాయ బృందం సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు. మురళీధర్ మాట్లాడుతూ హిందీ భాష వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, పాఠశాల స్థాయిలోనే జాతీయ భాష నేర్చుకోవాలని, జాతీయ భాష అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల హిందీ ఉపాధ్యాయులు టీ.ఎస్. వి ప్రసాద్ రావు ను అభినందించారు. పాఠశాల పిల్లలు హిందీ భాష నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి ఉపాధి, ఉద్యోగాలు సంపాదించవచ్చునని తెలిపారు. తెలుగు ఉపాధ్యాయులు వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో అత్యధికులు మాట్లాడేది హిందీ భాష ఇది దేశ ప్రజల మధ్య సంధానభాషగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.అప్పల నాయుడు , టీ. ఏ. సూర్యనారాయణ, శ్రీనివాసరావు, తారకేశ్వరరావు, ప్రభావతి, విజయ్ కుమారి, సునీత కామేశ్వరి, దీనలత, కృష్ణవేణి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవిద్యపై మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల బాలికలకు అవగాహన కార్యక్రమం..

కలసపాడు ప్రజా పాలన ప్రతినిధి: కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలికలకు ఎఫ్సీఎన్ ఫౌండేషన్ స్థాపకులైన డాక్టర్ గీత , టామ్ ల సౌజన్యంతో, మదర్ తెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య విద్య పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి, మరియు చిత్తా ప్రజల రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో ఎనిమిదవ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు ఆరోగ్య విద్యా విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదర్ తెరెసా ఫౌండేషన్, చిత్త మేరీ ప్రజ్వల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలికలకు 12 సంవత్సరాల నుండి శరీరంలో వివిధ రకాలైన మార్పులు చెందుతూ ఉంటాయని, అన్నారు. ఆ మార్పుకు అనుగుణంగా మనము తినే ఆహార పదార్థాలు, చేసే వ్యాయామం, సక్రమంగా ఉన్నట్లయితే, బాల బాలికలు అనారోగ్యాలకు గురికాదని ఆమె తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో బాల్యవివాహాలు కూడా చేసుకుంటున్నారని, అలా చేయటం వల్ల రాబోయే కాలంలో తల్లికి రక్తహీనత కలిగే అవకాశం ఎంతైనా ఉందని అన్నారు. ఇలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా బాల బాలికలు వివాహ వయస్సు 21 సంవత్సరములు వచ్చిన తర్వాత వివాహము చేసుకోవడం మంచిదని ఆమె తెలిపారు. అనంతరం మహిళలకు వచ్చే అనారోగ్య పరిస్థితులను గురించి విద్యార్థులకు వివరించారు. . అనంతరం బాలికలకు ఆరోగ్య విద్య పుస్తకాలను అందించారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు గిఫ్ట్ స్కీమ్



నరసాపురం, నవంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి) :ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు బుధవారం నుండి గిఫ్ట్ స్కీము ఏర్పాటు చేసామని నరసాపురం డిపో మేనేజర్ ఎస్. సుబ్బన్నరెడ్డి తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగు రూట్లల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఈ గిఫ్ట్ స్కీము ప్రవేశపెట్టినట్లు చెప్పారు. నరసాపురం నుంచి మచిలీపట్నం, నిడదవోలు, భీమవరం వయా మత్స్యపురి, దొడ్డిపట్ల రూట్లలో ప్రయాణించే బస్సు ప్రయాణికులు బస్సు దిగేముందు టికెట్ వెనక తమ ఫోన్ నెంబరు, పేరు, ఊరు, వ్రాసి బస్సులో ఉన్న గిఫ్ట్ బాక్స్ లో వేయాలని ప్రతి నెల ఒకటి మరియు16వ తేదీలలో డ్రా తీసి ముగ్గురు విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన ప్రత్యేక బస్సులు ఇస్తామని, కార్తీకమాసం సందర్భంగా పేరుపాలెం, ద్వారకాతిరుమల, అన్నవరం, అంతర్వేది, వాడపల్లిలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని శబరిమలై యాత్రకు ఆరు రోజులు, 8 రోజులకు అద్దె ప్రాతిపదికన ప్రత్యేక బస్సులు ఇస్తామని డిపో మేనేజర్ తెలిపారు. ఇతర వివరాల కొరకు 9959225486, 807454740 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

## వరకపూడిశాల ప్రాజెక్ట్ శంకుస్థాపన కు బయలుదేరిన కారంపూడి ఆర్యవైశ్యులు



కారంపూడి... నవంబర్15 ప్రజాపాలన... ప్రతినిధి :నియోజకవర్గంలోని వరకపూడిశాల ఎత్తిపోతల పథకం వనులు ప్రారంభం సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుండి శంకుస్థాపనకు బయలుదేరిన కారంపూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులు.



# స్పార్క్ ప్రీ రిలీజ్ ఈవెంట్ హైలైట్స్..!



విక్రాంత్ హీరోగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా స్పార్క్. మెహ్రీన్, రుక్సర్ హీరోయిన్స్ గా నటించిన ఈ సినిమా శుక్రవారం రిలీజ్ కాబోతుంది. మొదటి సినిమాతోనే పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తున్న విక్రాంత్ ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. విక్రాంత్ చేసిన ఈ ప్రయత్నాన్ని ప్రమోట్ చేసేందుకు ప్రీ రిలీజ్ ఈవెంట్ కి చీఫ్ గెస్టులుగా హరీష్ శంకర్, మారుతి అటెండ్ అయ్యారు. నాకు ఈ సినిమాలో సుహాసిని, మెహ్రీన్, అనంత్ శ్రీరామ్, రుక్సర్ వీళ్లు తప్ప ఎవరు తెలియదు సినిమా రిలీజ్ తర్వాత అందరి పేర్లు మీకు తెలుస్తాయి. ఈమధ్య సోషల్ మీడియాలో ప్రతి సినిమా ఈవెంట్ కి వెళ్తున్నారని అడుగుతున్నారు. నేను స్ట్రగులింగ్ డేస్ లో వినాయక్, పూరి గారు తనని ఎంకరేజ్ చేశారు. కొత్త టాలెంట్ వచ్చినప్పుడు ఎంకరేజ్ చేయాలి. నా సీనియర్స్ అందరు ఎంకరేజ్ చేశారు కాబట్టి నేను కూడా అలానే చేస్తున్నా. ట్రైలర్ చూస్తే ఇది చాలా పెద్ద సినిమాగా కనిపించింది. నవంబర్ 17న సినిమా మంచి విజయం అందుకోవాలని అన్నారు. మామూలుగా రుక్సర్ ఫ్లైట్ వెళ్తున్నప్పుడు ఈ సినిమా సాంగ్ చూపించింది. కొత్త హీరోతో ఇంత ఖర్చు పెట్టారేంటి అనుకున్నా.. తర్వాత తెలిసింది ఆయనే మొత్తం చేశారని. యూఎస్ నుంచి వచ్చి ఈ సినిమా తీశారు. విక్రాంత్ కి ఈ సినిమా పాత్ బ్రేకింగ్ సినిమా అవ్వాలని అన్నారు. మెహ్రీన్ కి ఈ సినిమా వన్ ఆఫ్ ది బెస్ట్ సినిమా అవ్వాలని సినిమా చూసి పెద్ద హిట్ చేస్తారని కోరుతున్నా అని అన్నారు. స్పార్క్ లైఫ్ హీరోయిన్ రుక్సర్ మాట్లాడుతూ.. సుహాసిని గారికి నేను చాలా పెద్ద ఫ్యాన్. మీరు అప్పటికీ ఇప్పటికీ అలానే ఉన్నారు. మీరు ఎంతో మందిని ఇన్ స్పైర్ చేశారు. నా ఫస్ట్ సినిమా కృష్ణార్జున యుద్ధం.. చివరి సినిమా అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాను చాలా ఎంకరేజ్ చేశారు. ప్రతి సినిమాలో కొత్త రోల్ చేస్తూ మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తాను. స్పార్క్ టీం కూడా చాలా హార్డ్ వర్క్ తో చేశారు. ప్రేక్షకులు లేనిది నేను లేను.. మీరు లేనిది సినిమా లేదు. 17న సక్సెస్ చేస్తారని అడ్వాన్స్ గా థాంక్స్ చెబుతున్నా. ఈ సినిమా విక్రాంత్ కి చాలా స్పెషల్. అతనికి ఆల్ ది బెస్ట్.. మీరు సినిమాపై చూపించిన ప్రేమ ఆడియన్స్ నుంచి రిటర్న్ వస్తుందని అన్నారు రుక్సర్. సుహాసిని మేడం తో కలిసి పనిచేయడం అదృష్టం గా భావిస్తున్నాను. విక్రాంత్ కి ఆల్ ది బెస్ట్. మీరంతా కూడా సపోర్ట్ చేసి విక్రాంత్ కలని నిజం చేస్తారని అనుకుంటున్నా. నిర్మాత లీలా గారు ఈ సినిమాకు ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా ఖర్చు పెట్టారని అన్నారు మెహ్రీన్. సినిమాలో నటించిన సీనియర్ యాక్టర్ సుహాసిని మాట్లాడుతూ.. మా టైం లో ఇంత ప్రేమ దొరకలేదు. మీరు చూపిస్తున్న ప్రేమ కు చాలా థ్యాంక్స్. ఈ సినిమాలో భాగమైనందుకు సంతోషం. అందరికీ బెస్ట్ విషెస్.. కాలేజ్ డేస్ లో నాకు ఫిజిక్స్ అంటే ఇష్టం. నేను ఈ సినిమాలో సైంటిస్ట్ గా కనిపించాను. విక్రాంత్ ఈ సినిమాను చాలా రీసర్చ్ చేసి తీశాడు. అతను తన ఫుల్ ఎఫర్ట్ పెట్టి సినిమా చేశాడు. ఐ విష్ ద ఫిల్మ్ ఆల్ ది బెస్ట్.. ఈ సినిమాలో నాది చాలా డిఫరెంట్ రోల్. ఈ సినిమా గ్రేట్ సక్సెస్ అందుకోవాలని అన్నారు సుహాసిని.

# సెమీస్ కోసం తలైవర్ ఆగమనం




కోలీవుడ్ తలైవర్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటించిన సాలిడ్ హిట్ చిత్రం "జైలర్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం తర్వాత రజినీ లైనప్ పట్ల ఫ్యాన్స్ మరింత ఎగ్జైటింగ్ గా ఉండగా తాను ఇప్పుడు తన 170వ సినిమాలో బిజీగా ఉన్నారు. అయితే లేటెస్ట్ గా తలైవర్ ఇండియా మరియు న్యూజిలాండ్ మధ్య జరిగే కీలక మ్యాచ్ సెమిస్ వీక్షించేందుకు అయితే ఇవాళ వాంఖడే స్టేడియం కి పయనం అయ్యారమరి అక్కడ ఎయిర్ పోర్ట్ దగ్గర తలైవర్ ల్యాండ్ అవ్వగా తనపై స్టేడియం దగ్గర అయితే కనిపించారు. దీనితో ఏ పిక్ వైరల్ గా మారింది. ఇక ఈరోజు జరుగుతున్నా అవైటెడ్ మ్యాచ్ కోసం యావత్తు భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. గత వరల్డ్ కప్ కి ఈసారి తప్పకుండా రివెంజ్ తీర్చుకుంటామని గట్టిగా భావిస్తున్నారు. మరి ఈ అవైటెడ్ మ్యాచ్ ఏమవుతుందో అని ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.వైరల్ వీడియో :

# గేమ్ ఛేంజర్ స్క్రిప్టుపై సుబ్బరాజు లీకులు




గౌరవంగా భావిస్తున్నానని రచయిత కం దర్శకుడు సుబ్బరాజు ఇటీవల ఒక ప్రాంతీయ యూట్యూబ్ ఛానెల్కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమిళనాడులో బాగానే ఆడుతోంది. విజయానందంలో ఉన్న దర్శకుడు సుబ్బరాజు మీడియాతో ముచ్చట్లలో చాలా సంగతులు చెబుతున్నారు. ముఖ్యంగా రామ్ చరణ్– శంకర్ కాంబినేషన్ మూవీ గేమ్ ఛేంజర్' చిత్రానికి రచనా బాధ్యతలు సుబ్బరాజు చేపట్టిన సంగతి తెలిసిందే. శంకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రామ్ చరణ్, కియారా అద్వానీ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. గౌరవంగా భావిస్తున్నానని రచయిత కం దర్శకుడు సుబ్బరాజు ఇటీవల ఒక ప్రాంతీయ యూట్యూబ్ ఛానెల్కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అలాగే కొన్ని నెలలుగా చర్చలు జరిపిన వెంటనే ప్రాజెక్టును ప్రారంభించామని, రాజకీయ కథాంశంతో సినిమా కథ నడుస్తుందని వివరించారు. దర్శకుడు శంకర్ తన స్టోరీ లైన్ ఎలా ఉండాలని ఆశిస్తున్నాడో అదే విధంగా తాను కథను రాసుకున్నానని, శంకర్కి అది నచ్చిందని వెల్లడించాడు. వారు సినిమాకి డీటెయిల్డ్ స్క్రీన్ ప్లేపై కూడా పనిచేశామని చెప్పారు. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో తెలుగులో శంకర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్, కియారా అద్వానీ, అంజలి, %ాజీ% సూర్య, జయరామ్, సునీల్, నాజర్ తదితరులు ఉన్నారు. ఈ చిత్రానికి సంగీతం ఎస్ థమన్ స్వరాలు సమకుర్చారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్లో

# తగ్గే ఛాన్స్ లేదంటున్న వెంకటేష్




విక్టరీ వెంకటేష్ హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో సైంధవ్ మూవీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమాని ఆవిష్కరిస్తున్నారు. హిట్ సిరీస్ తర్వాత శైలేష్ కొలను నుంచి వస్తోన్న మూవీ ఇదే కావడంతో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. అలాగే దృశ్యం 2 తర్వాత వెంకటేష్ నుంచి రాబోతున్న సినిమా ఇదే కావడంతో ఎక్స్పెక్టేషన్స్ హై అండ్ లోనే ఉన్నాయి. టీజర్ రిలీజ్ సమయంలోనే ఆ రిలీజ్ డేట్ పక్కా అని చెప్పారు. అయితే సైంధవ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ లేట్ అయ్యే అవకాశం ఉందని, రిలీజ్ డేట్ వాయిదా పడుతుందనే ప్రచారం తెరపైకి వచ్చింది. కాని అలాంటిదేం లేదని చిత్ర యూనిట్ నుంచి వినిపిస్తోన్న మాట. సంక్రాంతిన అనుకున్న డేట్ కి రిలీజ్ చేయడం పక్కా అని తెలుస్తోంది. విక్టరీ వెంకటేష్ కూడా సంక్రాంతి రిలీజ్ పైనే ఆసక్తిగా ఉన్నారని వెనక్కి వెళ్ళే ప్రసక్తే లేదని తెల్చేసినట్లు టాక్. ఈ నేపథ్యంలో ఐదు సినిమాల మధ్య పోటీ అనివార్యం అయ్యేలా కనిపిస్తోంది. ఇప్పటికే సూపర్ గుంటూరు కారం మూవీ జనవర్ 12న రిలీజ్ ఫిక్స్ చేసుకుంది. అలాగే ప్రశాంత్ వర్మ హనుమాన్ అదే రోజు రానుంది. విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ జనవరి 13న రిలీజ్ కి సిద్ధం అవుతోంది. మాస్ మహారాజ్ రవితేజ ఈగల్ మూవీ అదే రోజు ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. వెంకటేష్ సైంధవ్ కూడా జనవరి 13న రావడం కన్ఫర్మ్ అయిపోయింది. మొత్తం టాలీవుడ్ నుంచి ఐదు సినిమాలు సంక్రాంతి రేసులో ఉన్నాయి. వీటితో పాటుగా కోలీవుడ్ నుంచి మూడు డబ్బింగ్ సినిమాలు కూడా సంక్రాంతి రిలీజ్ కన్ఫర్మ్ చేసుకున్నాయి. సూపర్ స్టార్ రజినీకాంత్ లాల్ సలామ్, ధనుష్ పాన్ ఇండియా మూవీ కెప్టెన్ మిల్లర్, శివ కార్తికేయన్ అయలన్ సినిమాలు పొంగల్ కానుకగా రానున్నాయి. ఇవి తెలుగులో కూడా డబ్బింగ్ వెర్షన్స్ గా రిలీజ్ అవ్వబోతున్నాయి. మరి వీటికి థియేటర్స్ ఎంత వరకు దొరుకుతాయనేది చూడాలి.

# చై అవైటెడ్ సిరీస్ "దూత" రిలీజ్ డేట్ ఫిక్స్..!



టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో అక్కినేని నాగ చైతన్య బిగ్ స్క్రీన్ పై సినిమాలతో పాటుగా తన ఓటిటి డెబ్యూ ని కూడా ప్లాన్ చేసుకున్న సంగతి తెలిసిందే. తమ ఆస్థాన దర్శకుడిలా మారిన టాలెంటెడ్ ఫిలిం మేకర్ విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో ప్లాన్ చేసిన ఆ సిరీస్ నే "దూత'మరి ఇది అనౌన్స్ అయ్యిన నాటి నుంచి మంచి బజ్ ని సంతరించుకోగా ఫైనల్ గా ఇప్పుడు అయితే దీనిపై ఒకొకటిగా గుడ్ న్యూస్ లు బయటకి వస్తున్నాయి. ఇక ఈరోజు అయితే ఓ సాలిడ్ అప్డేట్ ని ఇస్తున్నట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేయగా ఫైనల్ గా ఆ అప్డేట్ రివీల్ అయ్యింది. దీనితో ఈ సిరీస్ స్ట్రీమింగ్ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో వారు అయితే ఈ సిరీస్ రిలీజ్ డేట్ ని ఖరారు చేశారు.పాన్ ఇండియా భాషల్లో అయితే ఈ సిరీస్ ప్రైమ్ వీడియోలో ఈ డిసెంబర్ 1 నుంచి అందుబాటులో ఉంటుంది అని ఓ ఆసక్తికర పోస్టర్ తో అయితే కన్ఫర్మ్ చేశారు.

# నాని హై వోల్టేజ్ యాక్షన్.. వేట స్టార్ట్




ఒక మూవీ కంప్లీట్ అయిపోయి థియేటర్స్ లోకి వచ్చే సమయానికి ఇంకో సినిమాని సెట్స్ పైకి తీసుకొని వెళ్తున్నారు. ఏడాదికి కనీసం రెండు సినిమాలు అయిన ప్రేక్షకులకి అందించాలనే టార్గెట్ తో నాని మూవీస్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అతనికున్న స్టార్ ఇమేజ్, చరిష్మాతో అదిరిపోయే కథలతో మూవీ చేస్తున్నారు. ఈ ఏడాది దసరా మూవీతో బ్లాక్ బస్టర్ కొట్టిన నాని ఇప్పుడు హాయ్ నాన్న సినిమాతో ప్రేక్షకుల ముందుకి రాబోతున్నారు. డిసెంబర్ లో ఈ మూవీ థియేటర్స్ లోకి రాబోతోంది. ఇప్పుడు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో చేస్తోన్న సరిపోదా శనివారం మూవీని ఎనౌన్స్ చేయడమే కాకుండా సెట్స్ పైకి తీసుకొని వెళ్ళిపోయాడు. ఓ వైపు హాయ్ నాన్న సినిమా ప్రమోషన్స్ చేస్తూనే మరో వైపు వివేక్ ఆత్రేయ మూవీ షూటింగ్ కూడా స్టార్ట్ చేయడం విశేషమనే చెప్పాలి. యాక్షన్ సన్నివేశాలతో మొదటి రోజు షూటింగ్ ని స్టార్ట్ చేసారని తెలుస్తోంది. ఈ సినిమాకి రామ్ లక్ష్మణ్ ఫైట్ కొరియోగ్రాఫర్స్ గా చేస్తున్నారు. సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ కాన్సెప్ట్ టీజర్ తోనే యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో నడిచే కథ అనే విషయాన్ని రివీల్ చేశారు. దానికి తగ్గట్లుగానే స్టార్ స్టంట్ కొరియోగ్రాఫర్స్ ని ఎంపిక చేయడం విశేషం. ఫస్ట్ డే షూటింగ్ లో హీరోయిన్ ప్రియాంక ఆరుళ్ మోహన్, ప్రతినాయకుడుగా చేస్తోన్న ఎస్.జె.సూర్య కూడా పాల్గొన్నారంట.ఆడియన్స్ చేతుల్లోనే రిజల్ట్..! సినిమాలో కీలక నటీనటులు అందరి మీద మొదటి రోజు జరిగిన షూటింగ్ సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలుస్తోంది. నాని కెరియర్ లో మరో భారీ బడ్జెట్ చిత్రంతో ఈ సినిమా తెరకెక్కుతోంది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.